


# విజయభాను




విశాఖపట్నం, సోమవారం 26-02-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 164 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన

# పెరగాలి



- ప్రకృతి వనరులు, విశాలమైన కోస్తా తీరం విశాఖ సొంతం
- యువతకు ఉద్యోగావకాశాలు మెండు
- విజయవంతమైన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్
- ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

విశాఖపట్నం: రాష్ట్రంలో పరిశ్రమలు మెండుగా స్థాపన జరగాలని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. స్థానిక ఏపిఐఐసి గ్రౌండ్స్‌లో భారత పరిశ్రమల సమాఖ్య, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న సిఐఐ భాగస్వామ్య సదస్సు రెండవ రోజైన ఆదివారం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ప్రోత్సాహం అనే అంశంపై జరిగిన చర్చా కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి కేంద్ర మంత్రి సురేష్ ప్రభు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ వాణిజ్య అవసరాలకు సరిపడా ప్రకృతి వనరులు, విశాలమైన కోస్తా తీరం ఉండడంతో పాటు మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. 3.2 మిలియన్ల మంది భారతీయులు అమెరికాలో విజయవంతంగా వాణిజ్య, వ్యాపార రంగాలలో తరువాయి 2లో



## రాలిపోయిన సిరిమల్లె

- భువినుంచి దివికేగిన అతిలోకసుందరి
- గుండెనొప్పితో మృతిచెందిన శ్రీదేవి
- నాలుగేళ్ల వయసునుంచే నటన
- అగ్రకథానాయకులతో వెండి తెరపై
- అసమానమైన అభినయ ప్రతిభ
- సినీ జీవితంలో ఎన్నో అవార్డులు, రివార్డులు
- శోక సంద్రంలో భారతీయ చలనచిత్ర పరిశ్రమ



న్యూఢిల్లీ: కాలం మారిపోతోంది. తరాలు మారుతున్నాయి. వాటితోపాటు కొంతమంది వ్యక్తులూ మన జ్ఞాపకాల్లోంచి చెరిగిపోతుంటారు. కానీ, రోజులెన్ని మారినా ఏళ్లు ఎన్ని గడిచినా మనం మరిచిపోలేని మనుషులు కొంతమందే ఉంటారు. అలాంటి వారిలో శ్రీదేవి ఒకరు.

తన అందాలతో సినీ ప్రేక్షక లోకాన్ని అలరించిన ఆమె ఇక లేరు. శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత దుబాయ్‌లో ఆమె కన్నుమూశారు. ఓ వివాహ వేడుకకు హాజరైన ఆమె.. గుండెపోటుతో తుది శ్వాస విడిచారని సంజయ్ కపూర్ ధ్రువీకరించారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ చిత్రసీమలను కొన్నేళ్లు ఏలిన అతిలోకసుందరి శ్రీదేవి భువి నుంచి దివికి వెళ్లిపోవడం సినీ ప్రేక్షక లోకాన్ని విషాదంలోకి నెట్టింది. కళ్లతో నవ్వడం.. మౌనంగా మాట్లాడటం.. చూపులతో బదులివ్వడం.. సిగ్గు దొంతర్లు.. తరువాయి 7లో



## ప్రపంచానికి భారతదేశమే

# ఆధ్యాత్మిక గమ్యస్థానం

- మతాలు ప్రజలకు మార్గదర్శకం
- ఆరోవిల్లే అంటే సూర్యోదయ పట్టణం
- భారత్‌లోనే అన్ని మతాల ఆవిర్భావం
- ప్రధాని నరేంద్ర మోదీ

ఆరోవిల్లే : ప్రపంచానికి భారతదేశం అప్పటికి, ఇప్పటికీ, ఎప్పటికీ ఆధ్యాత్మిక గమ్య స్థానమే నని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. యుగ యుగాలుగా భారతదేశం ప్రపంచానికి ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతోందన్నారు. వివిధ మతాలు, సంస్కృతుల సహజీవనం, పరస్పర గౌరవా లకు ఇక్కడ ఎంతో అవకాశం ఉందన్నారు. ప్రపంచంలోని చాలా మతాలు భారత్‌లోనే ఆవిర్భవించాయన్నారు. ఇవన్నీ ప్రజలకు మార్గదర్శకత్వం వహిస్తున్నాయన్నారు. పుదుచ్చేరికి 6 కి.మీ. దూరంలో ఉన్న ఆరోవిల్లే ఇంటర్నేషనల్ టౌన్‌షిప్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆరోవిల్లే అంటే సూర్యోదయ పట్టణం అని అర్థం.

## హామీలన్నీ నెరవేరుస్తాం



### ఎంపీ హరిబాబు

విశాఖపట్నం: ఏపీ పునర్విభజన చట్టంలో ఏమేం ఉన్నాయో అవన్నీ నెరవేరుస్తామని విశాఖ ఎంపీ, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు స్పష్టంచేశారు. ఇందుకు తుది గడువు ఏమీ ఉండదని చెప్పారు. విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఇలాంటి సదస్సులో వంద శాతం పెట్టుబడులకు 15 శాతం పెట్టుబడులు మాత్రమే రూపుదాల్చుకుంటాయని అభిప్రాయపడ్డారు. అంతమాత్రం చేత సదస్సు విఫలమైందని అనడం సమంజసం కాదన్నారు. మరో ఏడాది పాలనలో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ఆయన స్పష్టంచేశారు. రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్‌లో న్యాయం జరిగిందనే అభిప్రాయం వచ్చాక జరుగుతున్న సదస్సు ఇది అని అన్నారు. సూర్యుడికి చంద్రుని శక్తిని తెలిపే సదస్సు ఇది అని ఆయన అభివర్ణించారు.

## కనీస మద్దతు ధర వచ్చినప్పుడే నిజమైన పండుగ: కేసీఆర్



హైదరాబాద్: రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర వచ్చినప్పుడే నిజమైన పండుగ అని ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ వర్సిటీలో రైతు సమన్వయ సమితుల తొలి సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న సీఎం ప్రసంగిస్తూ... రైతు సమన్వయ సమితుల సభ్యుల పాత్ర చాలా ముఖ్యం అన్నారు. వ్యవసాయం వ్యాపారం కాదు... ఒక జీవన విధానం అని ఆయన అన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు నీళ్లివ్వలేదని, ఉమ్మడి రాష్ట్రంలో మనంపడ్డ బాధలు వర్ణనాతీతమన్నారు. రాష్ట్రంలో కోటి ఎకరాలకు నీరందించే విధంగా శ్రమిస్తున్నామని కేసీఆర్ అన్నారు.

### అరకు కాఫీ.. ఏమి రుచి..



సీఐఐ సదస్సులో కాఫీ రుచి ఆస్వాదిస్తున్న విదేశీ యువతి

వార్త 8లో..

## అలాంటి నటి మరొకరు లేరు

- షాక్‌కు గురయ్యా
- శ్రీదేవిని చూడటం అదే ఆఖరిసారి
- ప్రముఖ సినీనటుడు చిరంజీవి



హైదరాబాద్: శ్రీదేవి అకాల మృతిపట్ల ప్రముఖ సినీనటుడు చిరంజీవి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీదేవి మరణవార్త విని తాను షాక్ గురయ్యానని తెలిపారు. శ్రీదేవి అకాల మృతి పట్ల సంతాపం ప్రకటిస్తూ ఆయన ఓ వీడియో సందేశం విడుదల చేశారు. భారత తరువాయి 7లో






## సౌర, పవన విద్యుత్‌లో

# రాష్ట్రం నెం.1 కావాలి

- విద్యుత్ లోటును అధిగమించి మిగులు సాధించాం
- డిమాండ్ సప్లై సారూప్యత పెంపొందించాం
- విద్యుత్ సంస్కరణలు అమలు చేశాం
- పగలు సౌర విద్యుత్, సాయంత్రం పవన విద్యుత్ ఉత్పత్తి
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



విశాఖపట్నం: సాంప్రదాయేతర వనరులను ఉపయోగించుకుంటూ సౌర విద్యుత్, పవన విద్యుత్‌ల ఉత్పత్తి వినియోగంలో ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శంగా, నెంబర్ 1గా నిలబెడతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆదివారం భాగస్వామ్య సదస్సులో భాగంగా సాంప్రదాయేత వనరుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి - వినియోగంపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ వివిధ కంపెనీల ద్వారా ఒప్పందాలు కుదుర్చుకున్నారు. తరువాయి 2లో

మొదటి పేజీ తరువాయి




## రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన పెరగాలి

ఉన్నారని అన్నారు. ముఖ్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల కారణంగా గత మూడు సంవత్సరాల నుండి భారతదేశంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విజయవంతమైందన్నారు.

కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి సురేష్ ప్రభు మాట్లాడుతూ ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు అత్యుత్తమ సేవలందించడానికి విశేష కృషి చేస్తున్నారని సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి సఫలీకృతులవడం పట్ల ముఖ్యమంత్రిని అభినందించారు. ప్రజలకు సేవలందించడంలో ముఖ్యమంత్రి ఆనందాన్ని ఆస్వాదిస్తున్నారని అన్నారు. దేశంలోనే అత్యద్భుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అభివర్ణించారు. రాష్ట్రంలో పరిశ్రమల విషయంలో ప్రథమ స్థానంలో ఉందని, పరిశ్రమల స్థాపనతో ప్రజల జీవనస్థాయి మెరుగుపడుతుందని, దీంతో ప్రజలలో సంతృప్తి స్థాయి కూడా పెరుగుతుందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో 2015లో దేశంలో రెండవ స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉ ండగా, 2016లో ప్రథమ స్థానానికి చేరుకుని, 2017లో ఆ స్థానాన్ని సుస్థిరం చేసుకుని, లీడర్‌గా నిలిచిందన్నారు. ఏపీ పరిశ్రమల స్థాపనలో చేస్తున్న కృషిని ప్రపంచ బ్యాంకు కొనియాడిందన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి విదేశీ ప్రతినిధులను ఈ సందర్భంగా ఆహ్వానిస్తూ పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తోందన్నారు. కాకినాడలో 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ ప్రాంగణానికి, 25 ఎకరాలలో ఏర్పాటు చేయనున్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకింగ్ ప్రాంగణానికి కేంద్ర, వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి సురేష్ ప్రభు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏపీకి చెందిన ఇ-స్పైస్ బజార్ వెబ్ పోర్టల్‌ను, ఎంపెడా ఆధ్వర్యంలో ఆక్వా రైతుల నమోదు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. అనంతరం వివిధ పరిశ్రమల మధ్య జరిగిన ఒప్పంద పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి సురేష్ ప్రభు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి నారా లోకేష్, పరిశ్రమల శాఖ మంత్రి ఎన్. ఆదినారాయణ రెడ్డి, పార్లమెంటు సభ్యుడు కంభంపాటి హరిబాబు, శాసనమండలి సభ్యుడు ఎంవివిఎస్ మూర్తి, ప్రభృతులు పాల్గొన్నారు. వీరితోపాటు వివిధ కంపెనీల, విదేశీ ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు.

## సౌర, పవన విద్యుత్‌లో రాష్ట్రం నెం.1 కావాలి

భవిష్యత్తులో అన్ని రంగాల ద్వారా ఈ విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేస్తామన్నారు. విద్యుత్ రవాణా నష్టాలను అధిగమించడం సంస్కరణలు ప్రవేశపెట్టడంతో మిగులు విద్యుత్ స్థాయికి చేరుకున్నామన్నారు. సామాన్య మానవునికి సైతం సౌర విద్యుత్ అతి చౌకగా లభిస్తుందన్నారు. అన్ని రకాల విద్యుత్‌లను గ్రిడ్‌ల ద్వారా సమర్థవంతంగా నిర్వహిస్తామన్నారు. వంద మెగా వాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి ప్రపంచంలోనే అతిపెద్ద సోలార్ ప్లాంట్‌కు ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ రంగంలో పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలన్నారు.

### రాష్ట్రానికి లక్ష విద్యుత్ కార్లు

రాష్ట్రంలో లక్ష విద్యుత్ కార్లు ఉత్పత్తి, కొనుగోళ్లకు ఎంవోయు చేయనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. విద్యుత్ కార్లవల్ల పర్యావరణ పరిరక్షణకు వీలు కలుగుతుందన్నారు. వాహనాలు, పరిశ్రమలు ఇటువంటి విద్యుత్‌ను వినియోగించినట్లయితే పర్యావరణం ప్రశాంతంగా, ఆహ్లాదకరంగా వుంటుందన్నారు. దీనివలన ఆసుపత్రులు, డాక్టర్లతో అవసరం చాలా తగ్గుతుందని చమత్కరించారు. అంతకుముందు జరిగిన చర్చలో సాంప్రదాయేతర వినియోగం, ఉత్పత్తి రంగాలలో ఐ.టి., డిజిటల్ రంగాలను ఉపయోగించుకోవడంపై చర్చించారు.

అవసరాలు, శాస్త్రీయత, వినియోగం మొదలైన అంశాలపైనా, ప్రభుత్వ రాయితీలపైనా నిపుణులతో విస్తృతంగా చర్చించారు. ఈ చర్చలో రాజశేఖర్, విలియం ఆండ్రూస్ పిజోస్, పి. వినయ్ కుమార్ ఓ, పాట్రిక్ గ్లిస్, బి. రాజశేఖర్ ఓ, సంతోష్ కామత్, జెపి చలసాని, రమేష్, కైమార్ తదితరులు పాల్గొన్నారు.

























# బోటు ప్రమాద బాధితులకు మంత్రి గంటా శ్రీనివాసరావు పరామర్శ



విశాఖపట్నం : ఫిషింగ్ హార్బర్లో జరిగిన బోటు అగ్నిప్రమాదంలో గాయపడిన, బాధితులను మృత్యువాత పడిన మత్స్యకారుడి కుటుంబ సభ్యులను మానవ వనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ఆదివారం ఉదయం సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో పరామర్శించారు. మృతుడి కుటుంబానికి చంద్రన్న భీమా క్రింద 5 లక్షల రూపాయలు అందజేస్తామన్నారు. గాయపడిన వారికి ప్రభుత్వ ఖర్చులతో అవసరమైన చికిత్స చేయిస్తామని హామీ ఇచ్చారు మంత్రి హామీ ఇచ్చారు. ఎంత ఖర్చైనా ప్రభుత్వం భరిస్తుందన్నారు. వివిధ గ్రామాలలో ఈ మధ్యకాలంలో తరచూ బోటు ప్రమాదాలు జరుగుతున్నాయని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ఈ విషయమై ఫిషరీస్ కమిషనర్ నాయక్‌తో చర్చించారు.

# ఆత్మస్థైర్యంతో వైఫల్యాన్ని జయించొచ్చు




విశాఖపట్నం : కాక్లియర్ ఇంప్లాంటేషన్ దినాన్ని పురస్కరించుకుని సినీ నటి అభినయ అరిలోవ పినాకిల్ ఆసుపత్రిలో ఆదివారం జాయిన్ వాక్ ఏ థాన్ కార్యక్రమం పోస్టర్‌ను విడదుదలచేశారు. ఈ సందర్భంగా ప్రముఖ ఇఎన్‌టి స్పెషలిస్ట్ డాక్టర్ రాకేష్ గోదావతి మాట్లాడుతూ ఆత్మస్థైర్యంతో వైఖల్యాన్ని జయంచవచ్చునని అన్నారు. వైద్య పరిశోధన రంగంలో వినికిడి సమస్యను దూరంచేయడానికి కనుకొన్న కాక్లియర్ ఇంప్లాంటేషన్ ఎన్నో విధాల్లో వెలుగు నింపుతుందని చెప్పారు. ఎన్‌టిఆర్ వైద్యసేవద్వారా వినికిడి సమస్య ఉన్నవారు ఉచితంగా వైద్యసేవలు పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన శాంతి ఆశ్రమం అనాధలతో సినీనటి అభినయ కొంతసమయం గడిపారు. అనందవర్మ, లక్ష్మీ, ఆస్పత్రి విభాగం ప్రతినిధి ఇందిర, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యాలయం ప్రారంభం



పరవాడ : పరవాడ మండలము నాయుడు పాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతి కార్యాలయాన్ని స్దానిక శాసన సభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి చేతులు మీదగా అదివారము ప్రారంభించారు. పంచాయితీ కార్యలయం కోసము సుమారు పదహారు లక్షలు వెచ్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్మన్ లాలంభవాని, పరవాడ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, జిల్లా ప్రాధేశిక సభ్యులు పైల జగన్నాధరావు, వైస్ ఎంపిపి చింతకాయల ముత్యాలు సుజాత, కూంద్రపు సన్యాశినాయుడు, టిడిపి మండల పార్టి అద్యక్షులు బొండా సన్నిదేముడు, టిడిపి మండల ప్రదాన కార్యదర్శి పైల రామచంద్రరావు, బుగిడి గోవింధ, మాజి ఎంపిపి మాదంశెట్టి నీలబాబు తథితర్లుపోల్గోన్నారు.

# వంశీకృష్ణ ఆధ్వర్యంలో పలువురు యువకులు వైకాపాలో చేరిక



విశాఖపట్నం : విశాఖ తూర్పు నియోజకవర్గం (చినవాల్తేరు 18వ వార్డు)కు చెందిన అనేక మంది యువకులు తూర్పు నియోజకవర్గ కన్వీనర్ వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం మద్దిలపాలెం వైఎస్‌ఆర్‌సిపి కార్యాలయంలో స్వచ్ఛందంగా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ వారికీ కండువావేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు ఒక్కటీ నెరవేర్చలేదని త్వరలో సిఎంగా జగన్మోహనరెడ్డిని చూస్తామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుమారరాజు, శీరపు శ్రీనివాస్, గోకాడ ఈశ్వరరావు, నమ్మి రవిశంకర్, సంచానరవి, పల్లశ్రీను, ఒమ్మి పోలారావు, అప్పలస్వామి, మీసాలనాయుడు చేరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు మదుపాడ రవి, లీగల్‌సెల్ అధ్యక్షుడు కోరాడ కృష్ణప్రసాద్, స్టేట్ మైనారిటీ సెక్రటరీ అజాంఆలీ, ఇన్‌ఛార్జ్ కమల్‌కుమార్ నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిట్టివలస జ్యూట్ మిల్ ఐక్యకార్యాచరణ కమిటీ నాయకుల సమావేశం

విజయనగరం : చిట్టివలస జ్యూట్ మిల్ ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు ఈ రోజు సమావేశమయ్యారు.ఈ సమావేశంకు ధర్మారెడ్డి.. అధ్యక్షత వహించారు. 27వ తేది మంగళవారం ఉదయం 10.గంటలకు మంత్రి గంటా శ్రీనివాసరావు సమక్షంలో కలెక్టర్, జె.సి.ఎల్., పి.ఎఫ్.కమిషనర్‌తో పాటు జ్యూట్ యజమాని కె. కె. బజోరియా హాజరవుతున్నారని నాయకులు చెప్పారు.. యజమానితో ఏమి మాట్లాడాలి అన్నా విషయం చర్చించారు. జ్యూట్ మిల్ గోడౌన్స్ ఎవ్వరికి తెలియకుండా అమ్మేశారు. ఈ సారి యజమాని 10.సంవత్సరాల తరువాత ఏమి చెబుతాడో అన్నా విషయం ఆసక్తికరంగా మారింది. కార్మికులకు ఏ మేరకు న్యాయం జరుగుతుందో 27.వ తేదీ వరకు యూనియన్లు, కార్మికులు వేచి చూడాల్సిందే..ఏది ఏమైనా యజమానిని రప్పిస్తున్న గంటా శ్రీనివాసరావుకి ఐక్య కార్యాచరణ కమిటీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్ల వెంకటరమణ, జీరు వెంకట రెడ్డి, దల్లి అప్పలరెడ్డి, అల్లు బాబురావు, నాగోతి అప్పలరాజు, రవ్వ నర్సింగరావు.అప్పల నాయుడు, దేవుళ్ళు, సాడి అచ్చరావు తదితరులు పాల్గొన్నారు.

## సినీ నటి శ్రీదేవి మరణం కళారంగానికి తీరనిలోటు

విశాఖపట్నం :జివిఎంసి మాధవధార పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటి అద్వర్యంలో ప్రధాన కార్యాలయంలో సినినటి కిర్తిశేషులు శ్రీదేవి సంతప సభ అదివారం జరిగింది. ఈ సందర్భంగా శ్రీదేవి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల కమిటి ఛైర్మన్ సనపల బంగారురాజు మాట్లాడుతూ నాటి యువతరానికి నేటి యువతరం వరకు సిని రంగంలో అరుదైన పాత్రలు పోషించి మంచి పేరు ప్రతిష్టలు పొందేరని అన్నారు. శ్రీదేవి మరణం యావత్ భారతదేశ కళారంగానికి తీరని లోటుని ఛైర్మన్ సనపల బంగారురాజు అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల కమిటి ప్రతినిధులు సనపల పాండురంగారావు, సనపల మాధవరావు, పేడాడ సత్యనారాయణ, మూల రాము, కంచరాన అజయ్‌కుమార్, బత్తుల శ్రీనివాస్‌చక్రవర్తి, ఎస్.నర్సింగరావు, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఘనంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి దంతవైద్యుల క్రీడోత్సవాలు

కాకినాడ : ఇండియన్ డెంటల్ అసోసియేషన కాకినాడ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడవ రాష్ట్రస్థాయి దంతవైద్యుల క్రీడోత్సవాలు స్థానిక ఎన్.ఎఫ్.సి.ఎల్ రోడ్డులో వున్న జిల్లా క్రీడా మండలి మైదానంలో ఆదివారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. ఈ ఉత్సవాలకు రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాలనుండి 250మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, హెూమ్‌శాఖామాత్యులు నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించాల్సి ఉండగా ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల ఆయన పంపిన సందేశాన్ని బ్రాంచ్ అధ్యక్షులు డా॥ ఎన్.రఘురామ్ చదివి వినిపించారు. వైద్యవృత్తి ఎంతో విశిష్టమైనదని తమ విద్యుక్తధర్మాన్ని నిర్వహిస్తూ సామాజిక సేవాకార్యక్రమాలలోను దంతవైద్యులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. వైద్యులు కూడా తమ ఆరోగ్యంపట్ల ప్రత్యేకశ్రద్ధతీసుకోవడం ముదావహమని ప్రతీ సంవత్సరం క్రీడావార్షికోత్సవాలు నిర్వహిస్తూ దంతవైద్యులలో నూతనోత్సహాన్ని పెంపొందించడానికి రాష్ట్ర కమిటీ తీసుకుంటున్న చొరవ ప్రశంసనీయమని మంత్రిరాజప్ప సందేశంలో పేర్కొన్నారని రఘురామ్ వివరించారు. ఈ క్రీడోత్సవాలలో పురుష విభాగంనందు క్రికెట్, వాలీబాల్, షటిల్, క్యారమ్స్, అథలెటిక్స్ విభాగంలో జావలిన్, 100 మీటర్స్ రన్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, మహిళల విభాగంలో టెన్నీకాయిట్, షెటిల్, త్రోబాల్, అథలెటిక్స్ విభాగంలో దంతవైద్యుల క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర అద్యక్షులు డా॥సుధాకర్ రాజు, ప్రధాన కార్యదర్శి డా. అజయ్ బెనర్జీ, సెంట్రల్ కమిటీ సభ్యులు డా. వి.ఎన్.వి. సతీష్, కాకినాడ బ్రాంచ్ ఉపాధ్యక్షులు అడ్డాల సత్యన్నారాయణ, కార్యదర్శి డా. రవిచంద్, పూర్వాధ్యక్షులు డా. సుజయ్, సీనియర్ సభ్యులు డా. వి.వి. రావు, ప్రెసిడెంట్ ఎలక్ట్ డా. పొట్లూరి శిరీషలు, డా.జమ్మి శిరీష, డా. పద్మావతితోపాటు పలువురు పాల్గొన్నారు. ఉదయం షెటిల్, క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, పోటీలు ఉత్కంఠంగా ప్రారంభమైయ్యాయి.

## బ్లడ్‌బ్యాంక్‌లకు ప్రభుత్వ ప్రరంగా ప్రోత్సాహం
### - డా॥ పవన్‌కుమార్




కాకినాడ : రోటరీ బ్లడ్‌బ్యాంక్ అభివృద్ధిలో కీలక పాత్రపోషిస్తున్న రక్తదాన శిభిర నిర్వాహకులను సత్కరంచుకునే ప్రత్యేక కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక రోటరీ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 111మంది రక్తదాన శిభిర నిర్వాహకులను ఘనంగా ప్రెత్యేక మెమెంటోతో అభినందిస్తూ సత్కరించారు. ముఖ్యఅతిధిగా సమావేశంలో పాల్గొన్న జిల్లా ఆరోగ్యశాఖ అడిషనల్ అధికారి ఎమ్. పవన్‌కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోటరీ బ్లడ్ బ్యాంక్‌కు మంచి గుర్తింపు ఉందని కేవలం ఈ 7నెలలో 6వేలమందికిపైగా స్వచ్ఛందంగా బ్లడ్‌బ్యాగ్స్‌ను అందజేసి రోటరీ బ్లడ్‌బ్యాంక్ సేవలను కొనియాడారు. ప్రభుత్వపరంగా అందించాల్సిన నగదు ప్రోత్సాహకాన్ని త్వరలో అందించేందుకు ప్రయత్నంచేస్తామని చెప్పారు. రక్తదాన శిభిర నిర్వాహకుల పేర్లను తమకు అందజేసినయెడల ప్రభుత్వపరంగా వారికి కలక్టర్‌చేతులమీదుగా ప్రత్యేక సత్కారకార్యక్రమాన్ని నిర్వహించే ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ప్రత్యేక అతిధిగా పాల్గొన్న రోటరీ గవర్నర్ ఎలక్ట్ ఎమ్.వీరభద్రారెడ్డి (బాబి)మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 2700 బ్లడ్‌బ్యాంకులు ఉన్నాయని అందులో ప్రభుత్వపరంగా 1024, ప్రైవేటుపరంగా 1684 బ్లడ్‌బ్యాంక్‌లు పనిచేస్తున్నాయని చెప్పారు. రక్తదానంపై ఇంకాప్రజలల్లో అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తిచేయాల్సిన అవసరంఉందని అన్నారు.

# అభయ ఆంజనేయస్వామి ట్రస్ట్ ఆర్థిక సహాయం



విశాఖపట్నం : అభయ ఆంజనేయస్వామి ట్రస్ట్ మాధవధార వారు ఏర్పాటు చేసిన అభయ హస్తము పథకం వితంతువులకు పిల్లల చదువు నిమిత్తము పథకం ద్వారా ప్రతి 15 రోజులకు 10,000 చొప్పున రూపాయలు ఒక కుటుంబానికి డ్రా ద్వారా ఎంపిక చేయడం జరుగుచున్నది దీనిలో భాగంగా ఈ రోజు అంబేద్కర్ కోలనీ వాసి గర్భాపు నారాయన్నమ్మకి సనపల చంద్ర మౌళి ఆర్థిక సహాయములో ఈ రోజు గౌరవ అతిధి యైన ఎపిటిఎఫ్ గౌరవ అధ్యక్షలు జి.సింహాద్రప్పడు మరిము మాజీ అర్బన్ యుటిఎఫ్ అధ్యక్షలు పి.కృష్ణారావు మరిము లైఫ్ ఇన్సురెన్స్ ఏజెంట్స్ పెడరేషన్ డివిజన్ అధ్యక్షలు బి.తిరుమలరావు, మరియు వైఎస్ఆర్ సిపి నార్త్ కోఆర్డినేటర్ సనపల చంద్ర మౌళి చేతులు మీదగా లబ్దిదారునికి పది వేల రూపాయలు అంధజేయడం జరిగినది.

ఈ కార్యక్రమములో ఉమాపతి, చిన్నసూర్య నారాయణ , గుంపుల శరత్ బాబు, రూప, రోహిణి కుమారి మరియు ఈ కార్యక్రమములో లబ్దిదారులు 25 వితంతు కుటుంబాలు పాల్గున్నారు.

# విక్టోరియా ఆస్పత్రిలో స్వచ్ఛ భారత్



విశాఖపట్నం : బాబాహరదేవ్ సింగ్ జీ మహారాజ్ జన్మదినం సందర్భంగా గవర్నమెంట్ విక్టోరియా హాస్పటల్ సంత్ నిరంకారీ మిషన్ విశాఖ జిల్లా అధ్యక్షులు మిరిపురి ప్రేమ్‌జీ ఆధ్వర్యంలో స్వచ్ఛత అభియాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి విక్టోరియా హాస్పటల్ సూపరింటెండెంట్ హేమలత, ప్రేమ్‌జీ మాట్లాడుతూ ఒక్క విశాఖపట్నంలోనే కాకుండా దేశవిదేశాలలో రైల్వేస్టేషన్, హాస్పటల్స్ లలో చేయుటకు సంత్ నిరంకారీ మిషన్ వారికి ఆదేశమిచ్చారు. హాస్పటల్ ఆవరణ శుభ్రపరిచి, మొక్కలు నాటామని తెలిపారు. మానవసేవయే మాధవ సేవగా ప్రతి ఒక్కరు సేవాభావం అలవరచుకొని తోటి వారికి సహాయపడాలనే నినాదంతో సంత్ నిరంకారి మిషన్ ఇలాంటి గొప్ప సేవాకార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమానికీ దాదాపు 400 మందికి పైగా సేవాదళ్ సభ్యులు, వారితోపాటు పి.వి.రావు, బి. వెంకటరావు, శర్మాజీ, రాజ్‌విల్, గద్దిపిల్లి రాము పాల్గొన్నారు.

# చదరంగం క్రీడతో సత్ప్రవర్తన అలవడుతుంది
### .. ఏపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ఉపాధక్ష్యుడు కొంక్యాణ వేణుగోపాల్
### ..ఉత్సాహంగా స్కూల్ ఆఫ్ చెస్ పోటీలు



శ్రీకాకుళం : సత్ప్రవర్తన, ఓర్పు, పోరాట పటిమ చదరంగం క్రీడతో అలవడుతుందని అంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధక్ష్యులు కొంక్యాణ వేణుగోపాల్ అన్నారు. శ్రీకాకుళం నగరంలోని గొంటివీధి జంక్షన్‌లో గల స్కూల్ ఆఫ్ చెస్ ఆకాడమీలో జిల్లా స్థాయి 160 వ చెస్ పోటీలు ఆదివారం ఉత్సాహంగా జరిగాయి. సీనియర్, జూనియర్ క్రీడాకారులు పాల్గొని 5 రౌండ్లపాటు జరిగిన పోటీలలో ఎత్తుకు పైఎత్తులు వేస్తూ హెూరాహెూరీగా తలపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవంలో ముఖ్య అతిధి కొంక్యాణ వేణుగోపాల్ మాట్లాడుతూ చదరంగం భారతీయుల క్రీడ అని, చెస్ క్రీడతో తెలివితేటలు పెరుగుతాయని అని అలాంటి క్రీడలో జిల్లా చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని చెస్ క్రీడను నేర్చుకోవడం, పోటీలలో రాణిస్తుండటం గొప్ప విషయమని అన్నారు. స్కూల్ ఆఫ్ చెస్ అకాడమీ సంస్థ జిల్లాలో చదరంగం క్రీడ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుండటం, 160 చెస్ టోర్నమెంట్లు ఇంతవరకూ నిర్వహించడం, వందలాది చిన్నారులకు మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ విజేతలకు ట్రోఫీ, నగదు, ప్రత్యేక బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో చెస్ కోచ్ భేరి చిన్నారావు, తల్లితండ్రులు, చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

టోర్నీ విజేతగా భేరి యశ్వంత్ నిలవగా తరువాత స్థానాలలో విజేతలగా ఎస్ మధుకర్, ఆరంగి మేఘన, ఎస్ జయరాజ్, బివి సాయి చరణ్, పిఎస్‌వి చేతన్, బి ఉష, బి మనోజ్ కుమార్, కె నీక్షిత్, పివి నవీన్ కుమార్ నిలిచారు.

# వైకాపాలో శిక్షణ తరగతులు

విశాఖపట్నం : అవినీతి కంపు కొడుతూ, రాష్ట్రంలో నెలకొన్న దౌర్భాగ్య చంద్రబాబు పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమయినదని ఇందుకు ప్రతీ బూత్ కార్యకర్త ఉద్యమించి పనిచేయాలని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబుపిలుపు నిచ్చారు. ఆదివారము స్థానిక పూల్‌బాగ్‌లోని జగన్నాధ్ పంక్షన్ హాలులో నెల్లిమర్ల, బొబ్బిలి నియోజక వర్గాల బూత్ కన్వీనర్ల శిక్షణ తరగతులలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనకాపల్లి పార్లమెంటు అద్యక్షులు గుడివాడ అమర్‌నాధ్ మాట్లాడుతూ 2014 ఎన్నికలలో వైసిపిని ఆదరించే ఓటర్లున్నప్పటికి ఓటు వేయించే బూత్ కన్వీనర్ల వ్యవస్థ లోపం కారణంగా తాను ఓడిపోయానని ఆవేదన వ్యక్తం చేశారు.

# విజయభాను సంపాదకీయం

## రాజకీయ విలువలు

ప్రపంచ దేశాల ముందు మన దేశంలో అన్నివర్గాల పట్ల సమభావం ఉందని సమర్థించుకోవడం కష్టం. భారత్ ఉదారవాద, బహుళ సమాజమనీ, ప్రజాస్వామ్య వ్యవస్థ అనీ పాశ్చాత్య సమాజాన్ని మెప్పించగలగాలె. ఇదే విధంగా సిక్కులు ఖలిస్థాన్ భావజాలం వైపు మొగ్గకుండా, మన రాజకీయ విలువలను బోధించాలె. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి మన దేశం ఆచరిస్తున్న రాజకీయ విలువలే బలమైన ప్రచారాంశాలు. కెనడా ప్రధాని ట్రూడో మన దేశంలో వారం రోజుల పాటు పర్యటించినా ప్రభుత్వం కానీ, మీడియా కానీ పెద్దగా పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరం. ఒకప్పుడు జి7 కూటమిలో ప్రధాన పాత్ర పోషించిన కెనడా పెద్ద దేశాలలో ఒకటి. రాజకీయాలలో చిన్న వయస్కుడు, ఉదారవాద నాయకుడు అయిన ట్రూడోకు ఇతర దేశాలలో రాక్‌స్టార్‌కు ఉన్నంత క్రేజీ ఉన్నది. కానీ ఆయన పట్ల మన ప్రభుత్వం, మీడియా పట్టనట్టు ఉండటానికి కారణం- ఆయన కెనడాలోని ఖలిస్థాన్‌వాదులతో చెట్టాపట్టాలేసుకు తిరుగడం. ఇతర పెద్ద దేశాల నాయకులు వచ్చినప్పటి మాదిరిగా, ట్రూడోను ప్రధాని మోదీ విమనాశ్రయానికి వెళ్ళి ఆహ్వానించలేదు. తన సహజశైలిలో ఆహ్వానం పలుకుతూ ట్వీట్ కూడా చేయలేదు. ట్రూడో తాజమహల్ సందర్శిస్తే జిల్లా అధికారులు తప్ప ఇతర పెద్దలు లేరు. గుజరాత్ సందర్శించినప్పుడు మోదీ వెంటలేరు. ట్రూడో పర్యటన ముగింపు దశలో మాత్రం శుక్రవారం నాడు ప్రధాని మోదీ ఢిల్లీలో స్వాగతం పలికారు. కొన్నిరంగాల్లో ఒప్పందాలు కూడా కుదిరాయి. అటు స్వదేశంలోని సిక్కులను ఆకట్టుకోవాలె, ఇటు భారత్‌తో సంబంధాలు మెరుగుపరుచుకొని వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవాలనేది ట్రూడో ఆశ. కానీ ఈలోగా ఖలిస్థాన్ సానుభూతి పరుడు జస్పాల్ అత్వాల్ వివాదం తలెత్తడం తో పరిస్థితి మొదటికి వచ్చింది. ట్రూడో పర్యటన ఉదంతం ద్వారా అవసరమైతే భారత్ ఎంత కరుకుగా వ్యవహరిస్తుందో ఇతర దేశాలకు చాటినట్టయింది. భారత్ ఇంత కరుకుగా వ్యవహరించడానికి కెనడాలో, పాశ్చాత్య దేశాలలో సాగుతున్న ఖలిస్థాన్ కార్యకలాపాలు కారణం. పంజాబ్‌లో ఉగ్రవాదం మటుమాయమైనప్పటికీ, కెనడాలో ఖలిస్థాన్ వేర్పాటువాద భావజాలం ఇంకా బలంగా ఉన్నది. ఒక్క కెనడాలోనే కాదు, పాశ్చాత్య ప్రపంచమంతా కొత్త రూపం లో ఇంకా బలమైన పునాదితో ఖలిస్థాన్ ఉద్యమాన్ని నిర్మించే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఖలిస్థాన్ భావజాలం ఉగ్రవాద రూపంలో సఫలం కాదని భావించిన వారు ఇప్పుడు భిన్న పంథా చేపట్టారు. రెఫరెండం 2020 పేర రెండేండ్ల తరువాత ఖలిస్థాన్ కోసం ప్రజాభిప్రాయ సేకరణ జరపాలనే ప్రచారోద్యమం సాగుతున్నది. కొద్ది కాలం కిందట కెనడా గురుద్వారాలలోకి భారతీయ రాయబారులు రావడాన్ని నిషేధించారు. ఇప్పుడు ఈ నిషేధం అమెరికా, బ్రిటన్ తదితర దేశాలకు పాకింది. ఇటీవల పంజాబ్‌లో స్కాట్లాండ్‌కు చెందిన జగ్తార్ సింగ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఆయనపై హిందువాద సంస్థలకు చెందిన వారి హత్యకు బాధ్యుడనే అభియోగం ఉన్నది. దీంతో ఆయనను విడుదల చేయాలనే ప్రచారం విదేశాలలో సాగుతున్నది. కెనడా రాజకీయాలలో కీలకపాత్ర పోషిస్తున్న వారు భారత వ్యతిరేక ప్రచారంలో ప్రముఖ పాత్ర పోషిస్తుండటం గమనార్హం. ఖలిస్థాన్ ఉద్యమాన్ని తిరగదోడే పరిణామాలు భారత-కెనడా సంబంధాలను ప్రభావితం చేస్తున్నాయి. 1980 దశకంలో ఖలిస్థాన్ ఉగ్రవాదులు పంజాబ్‌లో చెలరేగిపోతున్నప్పుడు, కెనడాలోని సిక్కుల నుంచి భారీగా మద్దతు లభించింది. కెనడా కూడా క్యుబెక్ రాష్ట్రంలో వేర్పాటువాదాన్ని ఎదుర్కొంటున్నది. ఫ్రెంచి మాట్లాడేవారు అధికంగా ఉన్న ఈ రాష్ట్రం కెనడా నుంచి వేరుపడాలనే వాదన ఉన్నది. వేర్పాటువాదం పాశ్చాత్య దేశాలలోనూ ఉన్నది. అమెరికా కూడా ఒకప్పుడు అంతర్యుద్ధాన్ని ఎదుర్కొన్నది. దక్షిణాది రాష్ట్రాలు విడిపోవాలని యత్నించినప్పుడు. అత్యంత క్రూరంగా అణచివేసింది. అణచివేత విధానాలు సమర్థనీయం కాదు కానీ, పాశ్చాత్య దేశాలు తమకో న్యాయం, ఇతరులకో న్యాయం అన్నట్టు గా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయి. కెనడాలోని దాదాపు మూడున్నర కోట్ల మొత్తం జనాభాలో సిక్కులు నాలుగైదు లక్షల మంది ఉంటారు. కానీ వీరంతా కొన్ని ప్రదేశాలలో కేంద్రీకృతమై ఉండటం వల్ల వీరి ఓట్లు కీలకమైనవిగా మారాయి. ఉదారవాద భావజాలం గల జస్టిన్ ట్రూడో సిక్కుల పట్ల సానుభూతితో ఉంటున్నారు. మోదీ క్యాబినెట్‌లో కన్నా తమ మంత్రివర్గంలో ఎక్కువమంది సిక్కులు ఉన్నారని ట్రూడో వ్యాఖ్యానించారు. ఖలిస్థాన్ అనుకూల ఖాల్సా సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ట్రూడో పర్యటన పట్ల అంతా పార్టీ విభేదాలకు అతీతంగా ఏకాభిప్రాయంతో వ్యవహరించినట్టు కనిపిస్తున్నది.

## ధోనీని తప్పించారా..? ఒప్పించారా..?



న్యూఢిల్లీ : శ్రీలంకలో మార్చి 6 నుంచి జరగనున్న ముక్కోణపు టీ20 టోర్నీ కోసం ఎంపిక చేసిన జట్టు నుంచి మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీని తప్పించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 15 మంది సభ్యులతో కూడిన జట్టుని ఆదివారం ప్రకటించిన భారత సెలక్టర్లు.. కెప్టెన్ విరాట్ కోహ్లి, వికెట్ కీపర్ మహేంద్రసింగ్ ధోని, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య, ఫాస్ట్ బౌలర్లు జస్‌ప్రీత్ బుమ్రా, భువనేశ్వర్ కుమార్‌కి విశ్రాంతినిచ్చినట్లు వెల్లడించారు. వారి స్థానంలో యువ క్రికెటర్లకి ఛాన్సిచ్చి.. కెప్టెన్‌గా రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్‌గా శిఖర్ ధావన్‌ని నియమించారు. దక్షిణాఫ్రికా గడ్డపై మూడు టెస్టులు, ఆరు వన్డేలు, మూడు టీ20లు ఆడి భారత సీనియర్ క్రికెటర్లు అలసిపోయారని.. రానున్న ఐపీఎల్, ఇంగ్లాండ్ పర్యటన నేపథ్యంలో వారికి రెస్ట్ ఇచ్చామని సెలక్టర్లు చెప్పుకొచ్చారు. కానీ.. ఈ జాబితాలో మహేంద్రసింగ్ ధోనీ పేరు ఉండటమే ఆశ్చర్యం కలిగిస్తోంది. ఎందుకంటే.. టెస్టులకి రిటైర్మెంట్ ప్రకటించిన ధోని ఇప్పుడు కేవలం వన్డే, టీ20లు మాత్రమే ఆడుతున్నాడు కదా..? అతను అలసిపోవడమేంటి..? ఒకవేళ అదే అనుకుంటే.. సఫారీ గడ్డపై మూడు ఫార్మాట్లలోనూ ఆడిన ఓపెనర్లు రోహిత్ శర్మ, శిఖర్ ధావన్‌లను ఎందుకు ఎంపిక చేశారు..?

మహేంద్రసింగ్ ధోనీనే తనకి విశ్రాంతి కావాలని కోరాడు ఇది జట్టుని ప్రకటించిన అనంతరం సెలక్టర్లు చెప్పిన మాట. గత ఏడాది ఇదే తరహాలో స్పిన్నర్లు రవిచంద్రన్ అశ్విన్, జడేజాలకి రెస్ట్ కావాలంటే.. ఇచ్చామని.. వన్డే, టీ20 జట్టు నుంచి వాళ్లని సెలక్టర్లు తప్పించారు. ఆ తర్వాత ఈ స్పిన్ జోడి జట్టులోకి పునరాగమనం చేసే అవకాశాలే లేకపోయాయి. ఇప్పుడు ధోనీ స్థానంలో దినేశ్ కార్తీక్, రిషబ్ పంత్ రూపంలో ఇద్దరు వికెట్ కీపర్లని జట్టులోకి తీసుకున్నారు. ఒకవేళ ఈ టోర్నీలో ఎవరైనా మెరుగ్గా రాణిస్తే..? 2019 ప్రపంచకప్‌కి ప్రత్యామ్నాయ వికెట్ కీపర్‌గా ఉపయోగపడతాడనే ఆలోచనలో సెలక్టర్లు ఉన్నారేమో..? మరోవైపు ధోనీ మునుపటిలా ఆడలేకపోతున్నాడనే విమర్శలు వస్తున్న నేపథ్యంలో.. సెలక్టర్లు వికెట్ కీపర్ వేటలో పడ్డారన్న వాదనలకి తాజా సెలక్షన్ కూడా బలం చేకూరుస్తోంది. గత ఏడాది ఆరంభంలోనూ వన్డే, టీ20 కెప్టెన్సీలను ధోనీనే స్వతహాగా వదులుకున్నాడని చెప్పారు.. కానీ.. సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ ప్రత్యేకంగా ధోనీతో మాట్లాడిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. అంటే.. పరోక్షంగా ధోనిని ఒప్పించినట్లు.. ఇప్పుడు కూడా అదే తరహాలో ధోనిని ఒప్పించారా..?

## మాయావతి భారీ వ్యూహం... లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం...



లక్నో : సీనియర్ నేతలు వలస పోవడంతో బహుజన్ సమాజ్ పార్టీ నాయకుల కొరతతో సతమతమవుతోంది. లోక్సభ ఎన్నికలనాటికి ఈ పరిస్థితిని అధిగమించేందుకు ఆ పార్టీ అధినేత్రి మాయావతి వ్యూహాలు రచిస్తున్నారు. ద్వితీయ శ్రేణి నాయకుల్లో కొందరిని ఎంపిక చేసి, బాధ్యతలు అప్పగిస్తున్నారు. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం...

బీఎస్‌పీ నుంచి సుమారు 150 మంది నాయకులు వలస పోయారు. వీరిలో చాలా మంది ప్రస్తుతం బీజేపీ ఎమ్మెల్యేలయ్యారు. ఈ నేపథ్యంలో మాయావతి ఇటీవల తరచూ పార్టీ నేతలతో సమావేశమవుతున్నారు. సుదీర్ఘ కాలం నుంచి అంకితభావంతో పార్టీ కోసం పని చేస్తున్నవారిని గుర్తించి, రానున్న లోక్‌సభ ఎన్నికలకు సిద్ధమయ్యేలా మార్గదర్శకత్వం వహిస్తున్నారు.

చాలా కాలం నుంచి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నవారికి ప్రాధాన్యమిస్తున్నారు. ముఖ్యంగా యువ నాయకత్వాన్ని ఎంపిక చేస్తున్నారు. యువతకు పార్టీ సిద్ధాంతాలను సమర్థంగా చేరవేయగలిగేవారిని అన్వేషిస్తున్నారు.

## దక్షిణాది సంస్కారం శ్రీదేవి సొంతం: హేమమాలిని



శ్రీదేవి మరణించిందన్న వార్తను అభిమానులెవరూ ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నారు. శ్రీదేవి ఇకలేరన్న వార్త తెలుసుకున్నడ్రీమ్‌గర్ల్ తీవ్ర ఆవేదనకు లోనయయ్యారు. దీనిపై స్పందించేందుకు మాటలు కూడా రావడం లేదన్నారు. శ్రీదేవి బాలీవుడ్‌లో సూపర్‌స్టార్‌గా ఎదిగినప్పటికీ, దక్షిణ భారతీయ సాంప్రదాయాన్ని, సంస్కారాన్ని వీడలేదు. మేము అప్పుడప్పుడు వాళ్ల ఇంటికి వెళ్లినప్పుడు ఈ విషయాన్ని గ్రహించాం. శ్రీదేవి నాకన్నా చాలా చిన్నది. అయితే కర్తవ్యం, బాధ్యతలు నెరవేర్చే విషయంలో నాకన్నా చాలా పెద్దదిగా కనిపిస్తుంది అని పేర్కొన్నారు.

## శ్రీదేవికి ఇగో లేదు.. సరదాగా ఉండేవాళ్లం: కృష్ణంరాజు

లెజండరీ నటి, అతిలోక సుందరి శ్రీదేవి మృతి వార్త వినగానే నటుడు కృష్ణంరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శ్రీదేవి మృతి సినిమా రంగానికి తీరని నష్టమని అన్నారు. శ్రీదేవితో తనకున్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీదేవికి ఇగో లేదని, చాలా సోషల్‌గా.. స్పోర్టీవ్‌గా ఉండేవారని చెప్పారు. షూటింగ్ సమయంలో అందరితో సరదాగా ఉండేవారని, విరామ సమయంలో జోక్‌లు వేసుకుంటూ అందరం సరదాగా మాట్లాడుకునేవాళ్లమని కృష్ణంరాజు తెలిపారు. ఇప్పుడిప్పుడే ఆమె పిల్లలు పైకొస్తున్నారని, పెద్ద కుమార్తె జాన్వి హీరోయిన్‌గా ఓ చిత్రంలో చేస్తోందని, తన పిల్లల భవిష్యత్ చూడకుండా శ్రీదేవి మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. శ్రీదేవి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఆమె కుటుంబానికి కృష్ణంరాజు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

### కవి సమయం

## కనిపించే దైవం గురువు

అజ్ఞాన తిమిరాన్ని తరిమి
జ్ఞాన జ్యోతిని వెలిగించి
విద్య ఓ తపస్సు జీవితానికది
ఒక ఉషస్సు అని భోదించి

మానవ మనుగడకు
విద్య మూలాధారమని
విద్యార్థి జీవితాన్ని
దిశ నిర్దేశం చేసి

వినయ విధేయతలు విద్య ద్వారానే
వ్యక్తికి సంక్రమిస్తాయని తెలిపి
ప్రతి నిత్యం విద్యార్థిగా ఉంటూ
మదిలో శోధించి బడిలో బోధించి

జ్ఞానాన్ని అందరికీ పంచి
వ్యక్తిని వ్యవస్థనీ సంస్కరించి
కనిపించే దైవంగా పూజలందుకొంటున్న
గురువులందరకు పాదాభివందనం

రచయిత
ఆర్.శంకర్
984921379

## పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి: ఏకాదశి మ. 3.16 పునర్వసు రా.తె. 4.16 వ.సా. 5.06ల 6.35

సోమవారం 26-02-2018

a **మేషం** : రుణం ఏ కొంత అయినా తీర్చగలుగుతారు. సేవా కార్యక్రమాల్లోనూ, భక్తి కార్యక్రమాలలోనూ చురుకుగా పాల్గొంటారు. ఎదుటివారిని ఆకట్టుకునే ప్రయత్నంలో సఫలీకృతులవుతారు. కొత్త కొత్త పెట్టుబడుల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిత్య, కంది, మినుము, నూనె వ్యాపారస్తులకు దిన దినాభివృద్ధి ఉంటుంది. b **వృషభం** : జీవితంలో చక్కని మలుపు మీకు తెలియకుండానే జరుగుతుంది. పొదుపు ఆవశ్యకతను గురించి తెలుసుకుంటారు. స్త్రీలకు అనురాగ వాత్సల్యాలు పెంపొందుతారు. పాత మిత్రుల కలయిక మళ్ళీ మళ్ళీ జరగటం వల్ల మీలో ఎంతో ఉత్తేజాన్ని చేకూరుస్తుంది. కొత్త కొత్త వ్యాపారాల పట్ల ఏకాగ్రత వహిస్తారు. c **మిథునం** :ఉన్నట్టుండి మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. విద్యార్థులకు కోపం తారాస్థాయికి చేకూరుతుంది. కంట్రోల్ చేసుకోవడం వల్ల బంధు మిత్రులతో గుర్తింపు లభించగలదు. పండ్ల, పూల, కొబ్బరి వ్యాపారస్తులకు కలిసివచ్చే కాలం. కొన్ని అలవాట్లు మీకు ఎంతో చికాకును కలిగిస్తాయి. d **కర్కాటకం**: ఆర్థిక ఇబ్బంది అంటూ లేకపోయినా పురోభివృద్ధి అంటూ ఏదీ ఉండదు. ప్రయాణాలు మీకు అనుకూలించగలవు. మీరు తెలివైన వ్యక్తులతో జాగ్రత్త వహించండి. మీలో ఆత్మాభిమానం అధికమవుతుంది. ఐరన్, సిమెంట్, కలప, ఇటుక, వ్యాపారస్తులకు ఆశాజనకం. దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. e **సింహం**: ముఖ్యులకు బహుమతులు అందజేస్తారు. వస్త్ర, బంగారు, వెండి, లోహ, పీచు వ్యాపారస్తులకు ఆశాజనకం. ప్లీడర్లకు, ప్లీడరు గుమాస్తాలకు చేపట్టిన పనిలో అవరోధాలను ఎదుర్కొంటారు. మీ పెద్దల మూలంగా మీ సమస్యలు జటిలమవుతాయి. మతపరమైన విషయాలు చర్చకు రాగలవు. వైద్యుల సలహా తప్పదు. f **కన్య**: విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. హోటల్, తినుబండారాల వ్యాపారులకు, క్యాటరింగ్ రంగాలవారికి కలిసివచ్చే కాలం. ఉన్నట్టుండి మీలో వేదాంత ధోరణి అధికమవుతుంది. మిమ్మల్ని వేరే వ్యక్తుల కలయిక వల్ల సంతృప్తి కానవస్తుంది. ప్రైవేట్ రంగాల వారు మార్పుల కోసం చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. g **తుల**: పెద్దల ఆశీస్సులు మీకు మెండుగా లభిస్తాయి. ఇది సుఖపడే మార్గం అని రెడీమేడ్‌గా ఎక్కడా ఉండదు. మన మనస్సును బట్టి... మనలను బట్టి వుంటుంది. మీలో నిరుత్సాహాన్ని పక్కన పెట్టి ధైర్య సాహసాలతో ముందుకు సాగి జయం పొందండి. ప్రభుత్వ రంగ సంస్థల్లోని వారికి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. h **వృశ్చికం**: ఏ విషయంలోనూ ఊగిసలాట మంచిది కాదని గమనించండి. విద్యార్థుల్లో నూతన ఉత్తేజం కానవస్తుంది. ఏజెంట్లకు, బ్రోకర్లకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభదాయకంగా ఉండగలదు. సాంఘిక, సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటారు. రుణం తీర్చాలనే ఆలోచనను క్రియా రూపంలో పెట్టండి. i **ధనుస్సు**: యజమాన్యానికి సంబంధించిన విషయాలలో మీ సలహా ఎంతో సహకరిస్తుంది. ఎలక్ట్రికల్, టెక్నికల్ రంగాలవారికి కలిసివచ్చే కాలం. చిన్నచిన్న ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. జాగ్రత్త వహించండి. గృహంలో మార్పులు, చేర్పులు మీకు అనుకూలిస్తాయి. కోర్టు వ్యవహారాలు వాయిదా పడటం మంచిది. j **మకరం**: తాపీ పనివారికి, చేతి పనివారికి కలిసివచ్చే కాలం. వ్యవసాయ తోటల రంగాలలోని వారికి కలిసివచ్చే కాలం. నిత్యవసర వస్తు స్టాకిస్టులకు, మిర్చి, నూనె వ్యాపారస్తులకు పురోభివృద్ధి కానవస్తుంది. దైవ సన్నిధిలో గడపగలుగుతారు. ముఖ్యులకు బహుమతులు అందజేస్తారు. పెద్దల గురించి ఆందోళన చెందుతారు. k **కుంభం**: పీచు, లెదర్, హోమ్ వ్యాపారస్తులకు సంతృప్తి, అభివృద్ధి కానవస్తుంది. తోటివారితో అనుబంధాలు బలపడతాయి. సోదరీ, సోదరుల భావం అధికమవుతుంది. గతం కంటే ఇప్పుడు చాలా మెరుగ్గా ఉంటుంది. ధనం బాగా వెచ్చిస్తారు. మీ కలలు సాఫల్యమయ్యే కాలం ఆసన్నమైందని గమనించండి. k **మీనం**: ట్రాన్స్‌పోర్ట్, ఆటో మొబైల్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. మార్పుల కోసం చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి. మీ సృజనాత్మక శక్తికి, తెలివితేటలకు మంచి గుర్తింపు లభిస్తుంది. కిరాణా, ఫ్యాన్సీ, మందులు, రసాయనిక ద్రవ్య వ్యాపారస్తులకు, మిర్చి, కంది స్టాకిస్టులకు పురోభివృద్ధి ఉండగలదు.

### సంకీర్తన

## భారతీయులు శుభకార్యాలకు పువ్వులను ఎక్కువగా ఉపయోగిస్తారెందుకు?



మన దేశంలో పువ్వులకు ఒక భక్తిరస విలువ ఉన్నది. మనము దేవతలకు వారిపట్ల ఉన్న భక్తికి గుర్తుగా పువ్వులను అందిస్తాము మరియు ఏ దేవతకు తగ్గట్లుగా ఆ పువ్వులతో పూజిస్తాము. వివిధ దేవతలు మరియు దేవతల ప్రార్థనలకు, వారివారి విశిష్టతను బట్టి పువ్వులను అర్పిస్తాము. సాధారణంగా భారతదేశంలో బంతి, మందార మరియు తామర వంటి పువ్వులను వివిధ దేవతల ఆరాధనకు ఉపయోగిస్తారు. పువ్వులు సానుకూల ఆలోచనా కంపనాలు అందిస్తాయని ఒక నమ్మకం మరియు వాటి ప్రకాశవంతమైన రంగులు మరియు సువాసనలు మన మీద దీవెనలు కురిపించే దేవతలను ఆకర్షిస్తాయని నమ్మకం. ఒక హిందూ మతం కూడా వివాహంలో వధువు మరియు వరుడు దండలు మార్చుకునే ఆచారం ఉన్నది. ఎందుకు భారతీయులు పవిత్రమైన సందర్భాలలో పువ్వులను ఉపయోగిస్తారు అన్నది కనుక్కుందాం? ఎందుకు ఇండియన్స్ పవిత్రమైన సందర్భాలలో పువ్వులు ఉపయోగిస్తారు?


మ్యారిగోల్డ్ (బంతిపువ్వులు) మ్యారిగోల్డ్ ఒక అసహ్యకరమైన వాసన కలిగి ఉంటుంది, కనుక కీటకాలు మరియు తెగుళ్ళను దూరంగా ఉంచుతుంది. కాబట్టి ఈ పువ్వులు మరియు దండలు హిందూమత దేవతలకు అర్పిస్తారు మరియు తోరణాల రూపంలో గృహాలను అలంకరించేందుకు ఉపయోగిస్తారు.

**మందార**: అందమైన ఎరుపు పుష్పం వినాయకుడికి మరియు దేవత కాళీమాతకు అర్పిస్తారు మరియు దీనివలన కొన్ని ఔషధ ఉపయోగాలున్నాయి. మందార మీ జీవితంలో సౌభాగ్యం తీసుకుని వొస్తుంది మరియు మీ శత్రువులను నాశనం చేస్తుంది.

**గులాబీలు**: గులాబి రేకులను కొత్తగా వివాహం అయిన వారి మంచం మీద చల్లుతూ ఉంటారు, ఎందుకంటే ఇవి సహజ కామోద్దీపన కలిగిస్తాయి. గులాబీలు ఉధృతిని మరియు ఒత్తిడి మరియు అలసటను తగ్గించి ప్రశాంతతను కలిగిస్తాయని పరిశోధనలు నిరూపించాయి. గులాబీలు ఒక వ్యక్తిని మానసికంగా ఎక్కువ ప్రశాంతంగా ఉంచుతాయని కూడా ఋజువు అయ్యింది.

**లోటస్**: విష్ణు, బ్రహ్మ, దేవత లక్ష్మీ, సరస్వతి వంటి అనేక హిందూ మతం దేవతలకు ఈ జల పుష్పం సమర్పించబడుతున్నది. ఇది స్వచ్ఛతకు మరియు పవిత్రతకు ఒక చిహ్నంగా ఉన్నది. ఈ పువ్వుల యొక్క ముడుచుకోని రేకులు ఆత్మ యొక్క విస్తరణను సూచిస్తాయి. బుద్ధిజంలో, దీనిని సృష్టి యొక్క చిహ్నం ప్రైమార్డియల్ స్వచ్ఛతగా చెపుతారు.

**జాస్మిన్**: పండువాసన గల ఈ పువ్వును కూడా సాధారణంగా భారతదేశంలో దేవతలను పూజించటానికి ఉపయోగిస్తారు మరియు అనేక మంది మహిళలు వారి జుట్టు పరిమళంతో గుబాళించాలని తలలో అలంకరించుకుంటారు.



### ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు కలిసి పనిచేస్తేనే

# రక్షణ రంగ పరిశ్రమల అభివృద్ధి సాధ్యం

## వైమానిక, రక్షణ రంగాల్లో పరిశ్రమల అభివృద్ధిపై నిపుణులు అభిప్రాయం

విశాఖపట్నం : దేశంలో రక్షణ, వైమానిక రంగాల్లో తయారీ పరిశ్రమలు అభివ ృద్ధి చెందాలంటే ప్రభుత్వ, ప్రైవేటు రంగాల భాగస్వామ్యం వుండాలని యీ రంగంలోని నిపుణులు అభిప్రాయపడ్డారు. దేశంలో రక్షణ, వైమానిక రంగ అవసరాలకోసం ఇతర దేశాలపైనే ఆధారపడుతున్నామని, భారత ప్రభుత్వం రూపొందించిన భారత్‌లో తయారీ(మేక్ ఇన్ ఇండియా) విధానంతో ఈ రంగంలో వ ృద్ధికి గణనీయంగా అవకాశాలు వున్నాయని పలువురు నిపుణులు పేర్కొన్నారు. దేశంలో ఇప్పటికీ వైమానిక, రక్షణ రంగాలకు అవసరమైన సబ్ సిస్టమ్స్, పరికరాలు మాత్రమే తయారు చేయగలుగుతున్నామని, పూర్తిస్థాయిలో ఆయుధాలు, సిస్టమ్స్ దేశంలోనే తయారయ్యేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశీయంగా అభివ ృద్ధి చేయాల్సి వుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సిఐఐల ఆధ్వర్యంలో హార్బర్ పార్క్ మైదానంలో జరుగుతున్న భాగస్వామ్య సదస్సులో భాగంగా వైమానిక, రక్షణ రంగాల్లో పరిశ్రమల ఏర్పాటు, ప్రత్యేకంగా ఈ రంగంలో ఆంధ్రప్రదేశ్‌లో వ ృద్ధికి గల అవకాశాలపై ఆదివారం ప్లీనరీ సెషన్‌లో చర్చించారు. దేశంలోని రక్షణరంగ పరిశ్రమల నిర్వాహకులు, యీ రంగంలో తయారైన ఆయుధాలు, పరికరాల వినియోగంలో అనుభవజ్ఞులైన రక్షణరంగంలోని నిపుణులు పాల్గొన్న యీ సదస్సులో సమగ్రంగా చర్చ జరిగింది. కె.పి.ఎం.జి. సంస్థకు చెందిన ఏరోస్పేస్ విభాగం అధిపతి అంబర్ దూబే సమన్వయకర్తగా వ్యవహరించిన యీ చర్చాగోష్టిలో తొలుత ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ రంగ పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలు, అనుకూలతలు, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలపై పరిశ్రమల శాఖ కమిషనర్ సిద్ధార్థ్ జైన్ వివరించారు. పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన మౌళిక సదుపాయల కల్పన, జిఎస్‌టి, ఓఇఎం పరిశ్రమలపై రూ.10 కోట్ల వరకు సబ్సిడీ, ఏరోస్పేస్, రక్షణరంగ పరిశ్రమల పార్క్ ఏర్పాటుకోసం ముందుకు వచ్చే సంస్థలకు భూమి, భవనాలు, ప్లాంటు, యంత్రాలకు అయ్యే వ్యయంలో 50శాతం వరకు సబ్సిడీ, రూ.500 కోట్లకు పైబడిన పెట్టుబడి, 2000 మందికి ఉద్యోగాలు కల్పించే సంస్థలకు ప్రత్యేక రాయితీలు అందిస్తున్నట్టు పేర్కొన్నారు.

కె.పి.ఎం.జి. సంస్థ ప్రతినిధి అంబర్ దూబే మాట్లాడుతూ ఏ.పి.లో రక్షణ, వైమానిక రంగ పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం లభిస్తోందన్నారు. ఈ రంగంలో పరిశ్రమలు నెలకొల్పే ఆలోచన వున్న పారిశ్రామిక వేత్తలు ఆంధ్రప్రదేశ్‌ను తమ గమ్యస్థానంగా చేసుకోవాలన్నారు. జెన్‌సర్ ఏరోస్పేస్ సంస్థ సి.ఇ.ఓ. అరుణాకర్ మిశ్రా మాట్లాడుతూ వైమానిక, రక్షణ రంగాల్లో మనం ఇతరులపై ఆధారపడటాన్ని తగ్గించి, ఇతరులు మనపై ఆధారపడే పరిస్థితి ఏర్పడాలన్నారు. రక్షణ రంగ ఉత్పత్తులు, ఆయుధాల తయారీలో మన స్వయంసమ ృద్ధి సాధించాల్సి వుందన్నారు. ఈ దిశగా వ్యవస్థలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివ ృద్ధి చేయాల్సి వుందని పేర్కొన్నారు. భారత వాయుసేనకు చెందిన ఎయిర్ మార్షల్ అశ్వనీ కె.నాభ్ మాట్లాడుతూ రక్షణ, వైమానిక రంగంలో ఆయుధాలు, ఉత్పత్తులు దేశంలోనే తయారు చేయగలిగితే మన దేశానికి వ్యూహాత్మకంగా, ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. గతంలో రక్షణరంగ ఉత్పత్తులను ప్రభుత్వ రంగ సంస్థలే తయారుచేసే పరిస్థితి వుండేదని, ఈ రంగంలో చిన్న పరిశ్రమలు రూపొందించిన పరికరాలను వినియోగించి ప్రభుత్వ రంగ సంస్థలు ఆయుధాలు రూపొందించే పరిస్థితి వుండేదన్నారు. భారత ప్రభుత్వం రూపొందించిన మేక్ ఇన్ ఇండియా విధానంతో ఈ రంగంలో ప్రైవేటు సంస్థలు నేరుగా ఆయుధాలు, ఇతర రక్షణ రంగ ఉత్పత్తులు రూపొందించే అవకాశం ఏర్పడిందన్నారు. తాజా సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడంలో ఈ రంగం ఎప్పుడూ ముందుంటుదన్నారు. రక్షణ రంగంలో పరిశ్రమను నిర్వహిస్తున్న వెమ్ టెక్నాలజీస్ ఛైర్మన్ వి.వెంకటరాజు మాట్లాడుతూ రక్షణ రంగ పరిశ్రమలను మూడు దశలుగా విభజించవచ్చని పేర్కొన్నారు. స్వదేశీ పరిజ్ఞానాన్ని వినియోగించే సంస్థలు కూడా మన దేశంలో అభివ ృద్ధి చెందాయని చెప్పారు. ఎయిర్‌బస్ సైనిక విమానాల తయారీ సంస్థ ఎయిర్‌బస్ భారతదేశ ప్రతినిధి అనిల్ గుప్తా మాట్లాడుతూ కేంద్రంలో ప్రభుత్వం సత్వర నిర్ణయాలు తీసుకొన్నపుడే ఈ రంగంలో పరిశ్రమలు అధికంగా ఏర్పడేందుకు అవకాశాలు వున్నట్టు చెప్పారు. వివిధ దేశాలకు చెందిన సంస్థలతో ఆయుధ తయారీ, రక్షణ రంగ ఉత్పత్తులకోసం ఒప్పందాలు జరుగుతున్నప్పటికీ వాటి అమలులో జాప్యం జరుగుతోందన్నారు. భారత్ ఫోర్జ్ సంస్థ ఉపాధ్యక్షుడు అజయ్‌శర్మ మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో ఆయుధాల తయారీ సంస్థలను ప్రోత్సహించడం అవసరమని ఈ దిశగా మరిన్ని సంస్కరణలు రావలసి వుందన్నారు. ఈ దిశగా అవసరమైన విధానాలను ప్రభుత్వాలు రూపొందించాల్సి వుందని పేర్కొన్నారు.

## భారతదేశం 4వ పారిశ్రామిక విప్లవానికి నాయకత్వం వహిస్తుంది

### రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్






విశాఖపట్నం: భారతదేశం 4వ పారిశ్రామిక విప్లవంలో ప్రపంచానికే నాయకత్వం వహిస్తుందని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఆదివారం విశాఖపట్నంలో జరిగిన భాగస్వామ్య సదస్సు - 2018లో రెండవ రోజున జరిగిన 4వ ప్లీనరీ సెషన్‌లో భవిష్యత్ రంగాలు - భారత దేశం 4.0లో నాయకత్వం వహించగలదా?పై జరిగిన చర్చలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నూతన ఆలోచనలను, సాంకేతికను అందిపుచ్చుకుని 4వ పారిశ్రామిక విప్లవానికి ప్రపంచానికి ఆదర్శంగా నిలవడానికి తీవ్ర ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. 2029వ సంవత్సరంకల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారత దేశంలోనే అభివృద్ధిలోనే కాకుండా హ్యాపినెస్ పరంగా కూడా మొదటి స్థానంలో నిలుస్తుందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం పెంపుతో నీటి లభ్యత, అవసరంపై ఖచ్చితమైన అంచనాలకు రాగలుగుతున్నామని తెలిపారు.

అలాగే రోడ్లపై గుంతలు జియోట్యాగింగ్ చేయడం ద్వారా వాటిని మరమ్మతులు సత్వరమే చేయగలుగుతున్నామని తెలిపారు. కాఫీ ఆకులను ప్లాంటేషన్‌లలో ఫోటో తీయడంతోనే పోషకాహార లోపాన్ని రైతులు తెలుసుకోవచ్చునని తెలిపారు. ప్రభుత్వం కేటలిస్టుగా, ఎనేబులర్‌గా డిజిటల్ సాంకేతికను ఉపయోగించుకుని రాష్ట్రాభివృద్ధికై పాటుపడుతుందని అన్నారు. విశాఖపట్నం అందమైన నగరం అని, దీనిని మీరంతా తిరిగి చూడండని డెలిగేట్లను కోరారు. ఇందులో మొరాకో దేశపు పరిశ్రమల మంత్రిత్వ శాఖ కార్యదర్శి రకియా ఎద్దర్ హామ్ మాట్లాడుతూ ఆఫ్రికా ఖండం సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం భారత దేశం ఇతోధికంగా కృషి చేస్తున్నదని, ఈ సదస్సు విజయవంతం కావాలన్నారు. ఐటిసి ఇన్‌ఫోటెక్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ మహేష్ ప్రభు మాట్లాడుతూ 4.0లో భారత్ ముందుండాలంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చైన్ టెక్నాలజీ తదితర రంగాలలో ప్రావీణ్యత సంపాదించాలని అన్నారు.. ఈ సదస్సులో బ్రిటన్, రష్యా, స్విట్జర్లాండ్ ప్రతినిధులు వారి వారి సూచనలు, సలహాలను అందించారు.



## వెనుకబడిన జిల్లాలపై ప్రాజెక్టు రిపోర్టులు రూపొందించాలి

### కేంద్ర మంత్రి సురేష్ ప్రభు

**నీతిఆయోగ్ నివేదికపై మూడు జిల్లాల కలెక్టర్లతో సమీక్ష, పాల్గొన్న కేంద్ర మంత్రి అశోక్‌గజపతిరాజు**



విశాఖపట్నం: రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాలుగా నీతిఆయోగ్ గుర్తించిన కడప, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు తాము వెనుకబాటు తనాన్ని అధిగమించేందుకు చేపట్టనున్న చర్యలు, అందుకు అవసరమైన నిధులు తదితర అంశాలను పేర్కొంటూ జిల్లాల వారీగా ప్రాజెక్టు రూపొందించి కేంద్ర ప్రభుత్వానికి అందజేయాలని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి సురేష్ ప్రభు ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. నీతి ఆయోగ్ దేశవ్యాప్తంగా ఐదు అంశాల్లో వెనుకబాటుతనం ఆధారంగా 115 జిల్లాలను వెనుకబడినవిగా గుర్తిస్తూ ఆయా జిల్లాల్లో వెనుకబాటుకు కారణమైన అంశాలపై ప్రత్యేక ద ృష్టి సారించేందుకు నిర్ణయించింది. దీనిలో భాగంగా మన రాష్ట్రంలోని విశాఖ, విజయనగరం, కడప తదితర మూడు జిల్లాలు విద్య, వైద్యం, తాగునీరు, మరుగుదొడ్లు, వ్యవసాయం, అనుబంధ రంగాలు, మౌళిక సదుపాయాల కల్పన తదితర అంశాల్లో వెనుకంజలో వున్నట్లు ఆ సంస్థ గుర్తించింది. ఆయా జిల్లాల్లో వెనుకబాటుతనం నిర్మూలనకు చేపడుతున్న చర్యలపై సమీక్షించేందుకు ఒక్కో జిల్లాకు పరిశీలకులుగా ప్రత్యేక అధికారులను కూడా కేంద్రం నియమించింది. మూడు జిల్లాల కలెక్టర్‌లు, ప్రత్యేకాధికారులతో కేంద్ర మంత్రులు సురేష్ ప్రభు, పి.అశోక్ గజపతిరాజులు ఆదివారం భాగస్వామ్య సదస్సు ప్రాంగణంలో సమీక్షించారు. ఈ సందర్భంగా కేంద్ర వాణిజ్యమంత్రి సురేష్‌ప్రభు మాట్లాడుతూ ఆయా జిల్లాల్లో యీ ప్రాజెక్టును అమలు చేసేందుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాల్సి వుందన్నారు. ప్రాజెక్టు అమలుచేసేందుకు అవసరమయ్యే మొత్తం నిధులను ఒకేసారి కేటాయించి ఆ నిధులు ఏడాది చివరలో మురిగిపోకుండా కనీసం ఐదేళ్లకాలం వరకు వ్యయం చేసేందుకు వీలుగా కేటాయింపులు చేయాల్సి వుందని మంత్రి పేర్కొన్నారు. వెనుకబడిన జిల్లాల్లో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణంకోసం ప్రధానమంత్రి గ్రామీణ్ సడక్ యోజన నిధులను ఈ జిల్లాలకు పెద్ద మొత్తంలో కేటాయించేలా చర్యలు చేపట్టాల్సి వుందన్నారు.

బహిరంగ మలవిసర్జన రహితంగా రూపొందించేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా మరుగుదొడ్లు నిర్మించేటపుడు వాటి వినియోగానికి అవసరమైన నీటి సదుపాయాన్ని కూడా కల్పించాల్సి వుందని లేని పక్షంలో ఆయా ప్రయత్నాలు పూర్తిస్థాయిలో ఫలించే అవకాశం వుండదన్నారు. జిల్లాల్లో వెనుకబాటు తనం నిర్మూలనకు రూపొందించే ప్రాజెక్టు అమలులో ప్రభుత్వేతర సంస్థలను కూడా భాగస్వామ్యం చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం కార్యదర్శి సంజయ్‌గుప్తా నీతి ఆయోగ్ రూపొందించిన జాబితా ప్రకారం రాష్ట్రంలోని మూడు జిల్లాలు వివిధ అంశాల్లో ఏయే స్థానంలో వున్నదీ, ఏయే అంశాల ఆధారంగా వెనుకబాటుతనాన్ని నిర్ధారించిందీ వివరించారు. విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తమ జిల్లాలో 2022 వరకు వచ్చే ఐదేళ్ల కాలానికి రూపొందించిన అభివ ృద్ధి ప్రణాళికను వివరించారు. ముఖ్యంగా జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం అభివ ృద్ధిపై ద ృష్టి సారించామని చెప్పారు. కడప జిల్లాలో మినరల్ సెస్ ద్వారా గనులు వున్న సమీప ప్రాంతాల్లో అభివ ృద్ధి పనులు ఏవిధంగా చేపట్టిందీ కడప జిల్లా కలెక్టర్ టి.బాబూరావు నాయుడు వివరించారు.

## సాగర్‌డ్యాము పనుల పరిశీలన

నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్ డ్యామ్ భద్రతపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధ్యయన కమిటీ బృంద సభ్యులు సాగర్‌డ్యామ్, టైగర్ వ్యాలీలను పరిశీలించారు. నాగార్జునసాగర్ డ్యామ్ భద్రతపై విశ్రాంత సీఈ ఎం.ఎస్.రెడ్డి నేతృత్వంలో ఆరుగురు సభ్యుల బృందం రెండు రోజులుగా డ్యామ్‌కు సంబంధించిన పలు అంశాలపై డ్యామ్ అధికారులతో చర్చించారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసి
హోటల్ అరిటాకు పక్క వారిది
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

## తెన్నేటి పార్కులో గీతం ఎన్ఎస్ఎస్ స్వచ్ఛభారత్

విశాఖపట్నం : స్థానిక కైలాసగిరి సమీపంలోని తెన్నేటిపార్కులో గీతం విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) మరియు గీతం ఇనస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విభాగంలో బయోటెక్నాలజీ ఇంజనీరింగ్ విద్యార్థులు ఆధ్వర్యంలో ఆదివారం న స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 100 మందికి పైగా విద్యార్థులు ఆదివారం ఈ కార్యక్రమంలో పాల్గొని తెన్నేటిపార్కు పరిసరాలను శుభ్రం చేశారు. బీచ్ లోని వ్యర్దాలను మరుయు పార్కులో వ్యర్థాలను తొలగించి మొక్కలకు నీరు అందే విధంగా పాదులు సరి చేయడంతో పాటు సందర్శకులకు పరిశుభ్రత పాటించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. తెన్నేటి పార్కును గీతం విశ్వవిద్యాలయం దత్తత స్వీకరించిన నేపథ్యంలో గత ఏడాది నుంచి క్రమం తప్పక స్వచ్ఛభారత్‌ను నిర్వహిస్తున్నామని, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు స్ఫూర్తిదాయకంగా ఇందులో పాల్గొంటున్నారని గీతం విశ్వవిద్యాలయం గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు అభినందించారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, బయోటెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎస్.కె.కాషిన్ బేబి, విద్యార్థి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ కె.వీరభద్రం, ఎన్ఎస్-ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ జి.వి.స్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రం అఫీసర్ ఎన్.సిలాస్ తదితరులు పాల్గొన్నారు.




DISTANCE EDUCATION
B.a., B.Com., B.Sc.,
M.A., M.Com., M.Sc.,
All Groups
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

DSC + TET
SGT - & S A Social
Group IV & Group
VRO - VRA
క్లాసులు ప్రారంభమయినవి
GRACE ACADEMY
SBI మేడపైన - సబ్బవరం
77806 64414,
99666 99633

# చిత్రభాను

# రాలిపోయిన సిరిమల్లె...



( మొదటిపేజి తరువాయి : )

కన్నీటి సుడులు. అమాయకపు భావాలు.. చిలిపి కేరింతలు.. ఒకే ఒక్క మొహంలో ఎన్నో స్పందనలు.. ఏ పాత్ర వేసినా అందులో చక్కగా ఇమిడిపోయే స్వభావం.. శ్రీదేవి నటన గురించి చెప్పాలంటే ఇలాంటి మాటలు సరిపోవేమో. ఇక శ్రీదేవి అందాన్ని వర్ణించడానికి వేటూరి కలం సైతం ఎన్ని మెలికలు తిరిగిందో. ఆ వయ్యారాల వెల్లువలో అక్షరాలు కూడా తడిసి ముద్దయిపోతాయి. చివరికి పూల రెక్కలు, కొన్ని తేనె చుక్కలు రంగరిస్తివో.. ఇలా బొమ్మ చేస్తివో.. అంటూ కీర్తించి.. అసలు భూలోకం ఇలాంటి సిరి చూసి ఉంటదా? అంటూ తేల్చేశారు.

**బాల నటిగా..**

తమిళనాడులోని శివకాశిలో ఆగస్టు 13న శ్రీదేవి జన్మించారు. ఆమె అసలు పేరు అమ్మయ్యంగార్ అయ్యప్పన్. 1967లో బాలనటిగా కన్దన్ కరుణాయ్ అనే తమిళ చిత్రం ద్వారా మొదటిసారి వెండితెరపై కనిపించారు. 1976లో కె.బాలచందర్ దర్శకత్వం వహించిన మాండ్రు ముడిచులో కమల్ హాసన్, రజనీకాంత్‌లతో కలిసి నటించి స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్నారు. తెలుగులో పదహారేళ్ల వయసు, హిందీలో సోల్వా సావన్.. హీరోయిన్‌గా ఆమెకు తొలి చిత్రాలు. కథానాయిక రేసులో.. ఎక్కువ కాలం అగ్రస్థానంలో కొనసాగడం దాదాపు అసాధ్యమే. అయితే శ్రీదేవి దక్షిణాది పరిశ్రమతోపాటు.. అటు బాలీవుడ్‌లోనూ తన హవా చూపించి అక్కడా తనకంటూ ఓ సుస్థిర స్థానం సంపాదించుకుంది. తెలుగు, తమిళ, హిందీ, మలయాళ, కన్నడ చిత్రాల్లో దాదాపు 240 చిత్రాల్లో నటించి అగ్రశ్రేణి కథానాయికగా గుర్తింపు పొందారు.

తెలుగులో శ్రీదేవి నటించిన తొలి తెలుగు సినిమా 'మా నాన్న నిర్దోషి'. తెలుగు చిత్రసీమలో అందరు అగ్ర కథానాయకులతో కలిసి శ్రీదేవి నటించారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజు, చిరంజీవి, నాగార్జునతో కలిసి పలు హిట్ చిత్రాల్లో నటించారు. ఆమె నటించిన తెలుగు చిత్రాలకు ఎక్కువగా కె.రాఘవేంద్రరావు దర్శకత్వం వహించారు. ఎన్.టి. రామారావుతో ఆమె నటించిన 'కొండవీటి సింహం', 'వేటగాడు', 'సర్దార్ పాపారాయుడు', 'బొబ్బిలిపులి', చిరంజీవితో నటించిన 'జగదేకవీరుడు అతిలోక సుందరి', వెంకటేష్‌తో నటించిన 'క్షణం క్షణం' సూపర్‌హిట్ చిత్రాలుగా నిలిచాయి. 1978లో హిందీ చిత్రసీమలో అడుగు పెట్టిన శ్రీదేవికి.. తొలి సినిమా కొంత నిరాశపర్చినా.. జితేంద్రతో కలిసి నటించిన 'హిమ్మత్‌వాలా' మంచి విజయం సాధించింది.

ఇక నిజ జీవితంలో తల్లి పాత్రను కూడా సమర్థంగా పోషించి అందరికీ ఆదర్శంగా నిలిచింది. అతిలోక సుందరి అన్న ప్రశంస కన్నా.. అమ్మా అన్న పిలుపే ఎక్కువ అనందాన్నించిందని.. అమ్మనయ్యాక పద్నాలుగేళ్ల పాటు రంగుల ప్రపంచాన్ని పూర్తిగా మరిచిపోయాను అని శ్రీదేవి చెప్పింది. ఆమె కుటుంబానికి ఎంత విలువ ఇచ్చిందో ఈ మాటలే చెబుతాయి. నాలుగేళ్ల వయసులోనే నటించడం మొదలుపెట్టా. దాంతో బాల్యాన్ని ఆస్వాదించింది చాలా తక్కువ. అందుకే నా పిల్లలు ఎదిగే ప్రతి క్షణం ఆస్వాదించాలనుకున్నా. అందుకోసం ఎంతో ఇష్టమైన సినిమాలకు దూరమయ్యా. మళ్లీ నటించడం మొదలు పెట్టినా, పిల్లలకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్లాన్ చేసుకున్నా అని శ్రీదేవి అన్న మాటల్లో ఓ సగటు గృహిణి కనిపిస్తుంది.

సినిమాల్లో ఎంత పేరైతే తెచ్చుకున్నారో వ్యక్తిగత జీవితంలో అన్ని ఇబ్బందులు పడ్డారు. శ్రీదేవి చిన్నప్పటి నుంచి అమ్మంటే ప్రాణం. ఆమెకి తల్లితో ఉన్న అనుబంధం ఎక్కువ. ఆమె మరణం తనకు తీరని లోటని శ్రీదేవి చెబుతుండేవారు. తల్లి మరణం తర్వాత శ్రీదేవి బాలీవుడ్ నిర్మాత, హీరో అనిల్ కపూర్ సోదరుడు బోనీకపూర్‌ను 1996జూన్ 2న వివాహం చేసుకున్నారు. వారికి జాహ్నవి, ఖుషి ఇద్దరు పిల్లలు.

**సెకండ్ ఇన్నింగ్స్..**

పెళ్లి తర్వాత సినిమా కెరీర్‌కు గుడ్‌బై చెప్పేశారు శ్రీదేవి. అయితే 2004-05 మధ్యకాలంలో మాలినీ అయ్యర్‌గా బుల్లితెర మీద కొద్దికాలం ప్రత్యక్షమయ్యారు. శ్రీదేవి నటించడం వల్లే మాలినీ అయ్యర్ పాత్ర బాగా పాపులర్ అయింది. ఆ సీరియల్ అయిపోయాక రెండు మూడుసార్లు టీవీ షోలకు హాజరుకావడం తప్ప నటిగా మళ్లీ తెర మీదకు రాలేదు. అయితే, నిర్మాతగా పోకిరి చిత్రాన్ని హిందీలో సల్మాన్‌తో వాంటెడ్‌గా నిర్మించారు. 2012లో వచ్చిన ఇంగ్లీష్-వింగ్లీష్ చిత్రం ద్వారా సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించారు. ఈ సినిమాకి ప్రేక్షకుల నుంచి మంచి మార్కులే పడ్డాయి. ఇక ఇటీవలే మామ్ చిత్రంతో మరోసారి అలరించారు. ప్రస్తుతం ఆమె పెద్ద కుమార్తె జాన్వీని వెండితెరకు పరిచయం చేసే పనిలో నిమగ్నమై ఉన్నారు. మరాఠాలో ఘన విజయం సాధించిన సైరాట్ సినిమాను హిందీలో దడాక్ పేరుతో రిమేక్ చేస్తున్నారు. కరణ్ జోహార్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు దుబాయ్ వెళ్లిన శ్రీదేవి(54) గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. శ్రీదేవి మృతిపట్ల బాలీవుడ్‌తో పాటు, తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి.

**అవార్డులు ..**

తన నటనతో ఎన్నో ప్రశంసలు అందుకున్న శ్రీదేవిని పలు అవార్డులు కూడా అందుకున్నారు. నటనకు ఆమె చేసిన సేవను గుర్తించిన భారత ప్రభుత్వం 2013లో అత్యున్నత పురస్కారాల్లో ఒకటె%న పద్మశ్రీతో సత్కరించింది. ఇక శ్రీదేవి తన సినీ కెరీర్‌లో 14 సార్లు ఫిలింఫేర్‌కు నామినేట్ కాగా, నాలుగు సార్లు ఉత్తమనటిగా, రెండుసార్లు స్పెషల్ జ్యూరీ లభించాయి. ఇందులో తెలుగులో ఆమె నటించిన క్షణక్షణం చిత్రానికి ఉత్తమ నటిగా నంది అందుకున్నారు. అంతేకాకుండా ప్రముఖ ఆంగ్ల టీవీ ఛానెల్ సీఎన్‌ఎన్-ఐబీఎన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇండియాస్ గ్రేటెస్ట్ యాక్ట్రెస్ ఇన్ 100 ఇయర్స్‌గా శ్రీదేవి ఎంపికయ్యారు.

**శ్రీదేవి లాంటి నటి లేరు.. ఇక రారు!**

**శోక సంద్రంలో భారతీయ చలనచిత్ర పరిశ్రమ**

బాల నటిగా చలనచిత్ర పరిశ్రమలో అడుగుపెట్టి.. ముద్దు ముద్దు మాటలతో అందరినీ అలరించింది. ఆ తర్వాత పదహారేళ్ల వయసుతో కుర్రాళ్ల గుండెల్లో తీపి ముల్లు గుచ్చి... కలల రాణి అయింది. తెలుగు, తమిళం, హిందీ అనే తేడా లేకుండా అన్నింటా వరుస సినిమాలు చేసి అగ్ర కథానాయికగా ఎదిగింది. ఐదు పదులు దాటిన ఇంకా అతిలోకసుందరిగా వెలుగొందింది. అలాంటి వన్నెతరగని అందం భువిని వదలి దివికేగింది. ఆమె హఠాత్ మరణాన్ని అభిమానులే కాదు, ఆమె సహ నటులు, సాంకేతిక నిపుణులు, రాజకీయ, క్రీడా ప్రముఖులు కూడా తట్టుకోలేకపోతున్నారు.

**అభిమానుల దిగ్భ్రాంతి..**

అతిలోక సుందరి శ్రీదేవి మరణం చిత్ర పరిశ్రమను, అభిమానుల్ని దిగ్భ్రాంతికి గురి చేసింది. ఆమెను ఎంతగానో ఆరాధించే దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ మనసు కూడా చాలా ఆవేదనకు గురైంది. ఆమెపై తనకున్న ఇష్టాన్ని తెలుపుతూ వర్మ వరుస ట్వీట్లు చేశారు. కాగా శ్రీదేవి గురించి ఇకపై ట్వీట్లు చేయనని, ఇదే తన చివరి ట్వీట్ అని వర్మ తాజాగా పేర్కొన్నారు. ఆమెతో కలిసి ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వీడియోను పోస్ట్ చేశారు.


శ్రీదేవి గురించి ఇదే నా ఆఖరి ట్వీట్.. ఇప్పటి నుంచి తను ఇంకా బతికుందనే ఊహించుకుంటాను. శ్రీదేవి.. నేను మిమ్మల్ని ఎంత నవ్వించిన (వీడియోలో) తర్వాత కూడా మీరు నన్నింతగా ఏడిపించడం అన్యాయం. ఇంకెప్పటికీ మీతో మాట్లాడను. లైఫ్ లాంగ్ కటీఫ్ అని వర్మ ట్వీట్‌లో పేర్కొన్నారు.

క్షణక్షణం సినిమాలోని జాముురాతిరి జాబిలమ్మ పాట వీడియోను పంచుకుంటూ.. నా కెరీర్‌లో నేను చిత్రీకరించిన ఉత్తమమైన పాట ఇది. ఎం.ఎం. కీరవాణి పాటకు శ్రీదేవి జీవం పోశారు. మొత్తం కొరియోగ్రఫీ ఆమె ముఖ హావభావాలపైనే ఉంది అని ఆయన మరో ట్వీట్ చేశారు. శ్రీదేవితో కలిసి ఓ కార్యక్రమంలో దిగిన ఫొటోను పంచుకున్నారు.

తన కళ్లలోకి చూస్తే ఎక్కడ ప్రేమ బయట పడిపోతుందో అని పక్క చూపులు చూసేవాడిని అంటూక్షణ క్షణం సెట్‌లో తీసిన మరో ఫొటోను వర్మ పోస్ట్ చేశారు.













## అలాంటి నటి మరొకరు లేరు

( మొదటిపేజి తరువాయి : )

సినీ రంగంలో శ్రీదేవి లాంటి నటి మరొకరు లేరు రారు. ఆమె విషయంలో భగవంతుడు చాలా అన్యాయం చేశాడు. ఇంత చిన్న వయసులో ఆమెను కోల్పోవడం బాధగా ఉంది. శ్రీదేవి కళ కోసమే పుట్టింది. కళే ప్రాణంగా బతికింది. ఆమెకున్న అంకితభావం మరెవరిలోనూ చూడలేదు. జగదేక వీరుడు-అతిలోక సుందరిలో ఇంద్రజ పాత్ర తన కోసమే పుట్టిందా? అన్నట్లు నటించి మెప్పించింది. శ్రీదేవితో నాకు కెరీర్ పరంగానే కాకుండా కుటుంబ సాన్నిహిత్యమూ ఉంది. ఇరు కుటుంబాల్లో ఏవైనా ఫంక్షన్లు జరిగితే ఒకరినొకరు ఆహ్వానించుకోవడం.. హాజరుకావడం జరుగుతుంటుంది. నా 60వ జన్మదినం రోజున బోనీకపూర్-శ్రీదేవి దంపతులు వచ్చి ఆశీర్వదించారు. ఆమెను ప్రత్యక్షంగా చూడటం అదే ఆఖరిసారి. ఆదివాం ఉదయం తను చనిపోయిందని విని చాలాసేపు నేను నమ్మలేదు. అంత గొప్పనటిని కోల్పోవడం నిజంగా భారతీయ పరిశ్రమ చేసుకున్న దురదృష్టం. ఆమె కుటుంబసభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. శ్రీదేవి భౌతికంగా మనమధ్య లేకపోయినా ప్రేక్షకుల మనసులో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతారు. సినీ రంగం ఉన్నంతవరకు ఆమె జీవించే ఉంటుంది అని చిరంజీవి అన్నారు.





## శ్రీదేవి లేరంటే నమ్మలేం. ఆమె నటన చిరస్మరణీయం : పవన్ కల్యాణ్

హైదరాబాద్: భారతీయ వెండి తెరపై తనదైన ముద్ర వేసిన శ్రీదేవి హఠాన్మరణం నమ్మశక్యంగా లేదని ప్రముఖ నటుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. దుబాయ్‌లో వివాహానికి వెళ్లిన శ్రీదేవి చనిపోయారని తెలియగానే దిగ్భ్రాంతికి లోనయ్యానని తెలిపారు. అసమానమైన అభినయ ప్రతిభతో శ్రీదేవి భారత ప్రేక్షక లోకం అభిమానాన్ని చూరగొన్నారు. శ్రీదేవి ఇక లేరు అనే మాట నమ్మలేనిది. కానీ ఆమె వెండితెరపై పోషించిన భిన్నమైన పాత్రలన్నీ చిరస్మరణీయాలే. భౌతికంగా ఈ లోకాన్ని వీడినా నటిగా శ్రీదేవి ముద్ర చిత్ర సీమలో సుస్థిరం. శ్రీదేవి కుటుంబానికి ఈ విషాదాన్ని తట్టుకునే మానసిక స్థైర్యాన్ని భగవంతుడు అందించాలని ప్రార్థిస్తున్నాను బాలనటిగా, కథానాయికగా దక్షిణ భారత సినీ రంగంలో విజయాలు అందుకున్న శ్రీదేవి అదే స్థాయిలో హిందీ ప్రేక్షకుల అభిమానాన్ని పొందారు. బడి పంతులు సినిమాలో బాల నటిగా బూచాడమ్మా బూచాడు అనే పాటలో కళ్లు అటూ ఇటూ తిప్పుతూ పలికించిన హావభావాల్ని ప్రేక్షకులు మర్చిపోలేరు.

# అలెక్సా, గూగుల్ తరహాలో ప్రభుత్వ పాలన

## సీఐఐ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు




విశాఖపట్నం: అలెక్సా, గూగుల్ వంటి సాంకేతిక సంస్థల తరహాలోనే తమ ప్రభుత్వాన్ని నడుపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. సెర్చ్ ఇంజన్ల తరహాలో ప్రభుత్వానికి సంబంధించిన ఏ సమాచారం అడిగినా ప్రజలకు క్షణాల్లో సమాచారం అందించనున్నామని చెప్పారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదికగా జరిగిన ప్లీనరీలో ప్రభుత్వం మరో నూతన సాంకేతికతను పరిచయం చేసింది. మాటల రూపంలో వేసే ప్రశ్నలకు మాటల్లోనే సమాచారం అందించే విధానాన్ని ప్రదర్శించింది. సీఐఐ సదస్సులో రేపటి సాంకేతికతలు అనే అంశంపై జరిగిన ప్లీనరీలో ముఖ్యమంత్రి తన ప్రజెంటేషన్ అందించారు. ప్రభుత్వ రియల్ టైమ్ గవర్నెన్స్ సాంకేతిక భాగస్వామి అలెక్సా ఈ విధానాన్ని రూపొందించింది.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా ఇలాంటి వ్యవస్థ లేదని చెప్పారు. ఆధార్ కార్డ్ తరహాలో ప్రతి భూమికి భూధార్ పేరుతో విశిష్ట గుర్తింపు సంఖ్య ఇస్తున్నామని చెప్పారు. వచ్చే మార్చి నాటికి రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయాన్ని ఆన్‌లైన్ ద్వారా అనుసంధానిస్తామన్నారు.

నవ కల్పనలపై దేశ విదేశాలకు చెందిన ప్రతినిధులు తమ ఆవిష్కరణల గురించి ఈ ప్లీనరీలో వివరించారు. రాష్ట్రంలోని గృహోపకరణాలకు విద్యుత్ ఆదా చేసే పరికరాలను అమర్చడం ద్వారా కోట్ల రూపాయలను ఆదా చేయొచ్చని అటంబర్గ్ టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు సిబబ్రత దాస్, మొక్కల నుంచి విద్యుత్‌ను అందించే విధానంపై నెదర్లాండ్స్ కు చెందిన ప్లాంట్ ఈ సీఈవో మార్జోలిన్ హెల్డర్, విద్యా సంబంధ విషయాల్లో సహకారం అందించడంపై ఫిన్లాండ్‌కు చెందిన పీటర్ వెస్టర్ బెకా తదితరులు తమ ఆవిష్కరణలను ప్రజెంట్ చేశారు. నగరాల్లో నవీకరణ సాంకేతికతలు అందించే కేంద్రాన్ని విశాఖలో ఏర్పాటు చేయడం కోసం ఏస్ అర్బన్ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఏస్ అర్బన్ విశాఖలో 3 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.








# సీఐఐ సదస్సు చిత్రావళి










# ఆ కెప్టెన్‌ల జాబితాలో రోహిత్ శర్మ!

కేప్‌టౌన్: దక్షిణాఫ్రికాతో శనివారం జరిగిన టీ20 మ్యాచ్‌లో టీమ్ ఇండియా ఏడు పరుగుల తేడాతో విజయం సాధించి 2-1 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. వెన్నునొప్పి కారణంగా విరాట్‌కోహ్లి ఆఖరి టీ20కి దూరమయ్యాడు. రోహిత్ సారథ్యంలో బరిలోకి దిగిన భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో భాగంగా బరిలోకి దిగిన సఫారీ జట్టు 20 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 165 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ టూర్‌లో బ్యాట్‌తో ఆశించినంతగా రాణించలేకపోయిన రోహిత్‌శర్మ చివరి టీ20లో సారథ్య బాధ్యతలు చేపట్టి సిరీస్ విజయంలో కీలక పాత్ర పోషించాడు.

ఈ నేపథ్యంలో రోహిత్ విశిష్ట కెప్టెన్ల జాబితాలో చోటు సంపాదించుకున్నాడు. సారథ్య బాధ్యతలు చేపట్టిన మ్యాచ్‌తోనే సిరీస్‌ను కైవసం చేసుకున్న కెప్టెన్ల జాబితాలో చేరాడు. ఇంతకుముందు మిస్బావుల్ హక్, షాహిద్ అఫ్రిది, సర్ఫరాజ్ అహ్మద్, శ్రీలంక ఆటగాళ్ల సంగక్కర, లసిత్ మలింగలు కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించిన తొలినాలుగు మ్యాచ్‌ల్లో విజయం సాధించారు. ఇప్పుడు వీరి సరసన రోహిత్ శర్మ చేరాడు. డిసెంబరు 2017లో




శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్‌లో రోహిత్ శర్మ తొలిసారి సారథ్య బాధ్యతలు చేపట్టాడు.ఆ సిరీస్‌ను టీమ్ ఇండియా 3-0తో గెలుచుకుంది.

# తక్షణమే కాల్పుల విరమణ జరగాలి : ఐక్యరాజ్య సమితి

ఐక్యరాజ్య సమితి : సిరియాలో 30 రోజులపాటు కాల్పులను విరమించాలని ఐక్యరాజ్య సమితి (ఐరాస) భద్రతా మండలి చేసిన డిమాండ్‌ను ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ స్వాగతించారు. తక్షణమే కాల్పుల విరమణ అమల్లోకి రావాలన్నారు. తిరుగుబాటుదారుల స్వాధీనంలో ఉన్న ఈస్టర్న్ ఘౌటాపై సిరియా యుద్ధ విమానాలు దాడులు చేస్తున్న నేపథ్యంలో సంధి తక్షణమే, ఎటువంటి ఆలస్యం లేకుండా అమలు జరగాలని భద్రతా మండలి ఏకగ్రీవంగా డిమాండ్ చేసింది. సిరియా ప్రజలకు మానవీయ సహాయం ఎటువంటి ఆటంకాలు లేకుండా నిరంతరాయంగా జరగడానికి వీలుగా ఈ తీర్మానం తక్షణమే అమలు జరగాలని గుటెరస్ పిలుపునిచ్చినట్లు ఐరాస అధికార ప్రతినిధి డుజారిక్ చెప్పారు. సామాన్య ప్రజలను కాపాడవలసిన బాధ్యత అన్ని పక్షాలకు ఉందని గుటెరస్ చెప్పారని తెలిపారు.

# ముక్కోణపు సిరీస్‌కు టీమిండియా ఎంపిక

## కోహ్లికి విశ్రాంతి.. రోహిత్‌కు సారథ్య బాధ్యతలు



ముంబయి: శ్రీలంక, బంగ్లాదేశ్‌తో మార్చి 6 నుంచి జరిగే ముక్కోణపు టీ20 సిరీస్‌కు భారత జట్టు ఎంపికైంది.

చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్ నేతృత్వంలో సమావేశమైన చీఫ్ సెలక్షన్ కమిటీ ఈ మేరకు జట్టును ప్రకటించింది. రోహిత్‌శర్మ సారథ్యంలో 15 మందితో కూడిన జట్టు ముక్కోణపు సిరీస్‌లో ఆడనుంది. టీమిండియా సారథి విరాట్ కోహ్లికి సెలక్టర్లు విశ్రాంతి ఇచ్చారు.

జట్టు వివరాలు..

రోహిత్‌శర్మ(కెప్టెన్), శిఖర్ ధావన్(వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్, సురేశ్ రైనా, మనీశ్ పాండే, దినేశ్ కార్తీక్, దీపక్ హుడా, వాషింగ్టన్ సుందర్,

యజువేంద్ర చాహల్, అక్షర్ పటేల్, విజయ్ శంకర్, శార్దూల్ ఠాకూర్, జయ్‌దేవ్ ఉనద్కత్, మహమ్మద్ సిరాజ్, రిషబ్ పంత్.

# మాలో మార్పునకు కారణం అదే: భువీ

కేప్‌టౌన్:దక్షిణాఫ్రికాతో జరిగిన టీ 20 సిరీస్‌లో మ్యాన్ ఆఫ్ సిరీస్ అవార్డు గెలుచుకున్న భారత పేసర్ భువనేశ్వర్ కుమార్ తన ప్రదర్శనపై సంతృప్తి వ్యక్తం చేశాడు. గత కొంతకాలంగా తన బౌలింగ్‌లో వైవిధ్యం పెరిగిందని పేర్కొన్న భువీ.. ఈ మార్పుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్) కారణమని స్పష్టం చేశాడు. మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అవార్డు గెలుచుకున్న క్రమంలో మాట్లాడిన భువీ..' ప్రతీ సిరీస్‌కు మనం ఎలా సన్నద్ధం అవుతున్నామన్నదే ఇక్కడ ముఖ్యం.

దాన్ని దృష్టిలో పెట్టుకునే ప్రతీ సిరీస్‌కు ముందు ఒక కచ్చితమైన ప్రణాళిక రచించుకుంటా. ఇటీవల నా బౌలింగ్‌లో వైవిధ్యం పెరిగింది.

# అరకు కాఫీ.. ఆహా ఏమి రుచి..



విశాఖపట్నం : విశాఖ సీఐఐ సదస్సులో ఏర్పాటు చేసిన అరకు కాఫీ స్టాల్ అతిథులను ఆకర్షిస్తోంది. అరకు కాఫీ.. ఆహా ఏమి రుచి అంటూ అంతా మైమరచి తాగుతున్నారు. కమ్మటి వాసన, కంటికి ఇంపైన రంగు, అమృతం లాంటి రుచి, చిక్కదనంతో ప్రపంచ వ్యాపారవేత్తలను అరకు కాఫీ రా రమ్మని పిలుస్తోంది. గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో ఈ స్టాల్ ఏర్పాటు చేశారు. స్వచ్ఛమైన వాతావరణంలో సేంద్రీయ ఎరువులతో ఈ పంటను పండించారు. గిరిజన సహకార సంస్థ ఈ మధ్యే విడుదల చేసిన ఇన్‌స్టంట్ అరకు కాఫీని కూడా అందుబాటులో ఉంచింది. సీఐఐ సదస్సుకు వచ్చిన వారంతా అరకు కాఫీ రుచిని ఆస్వాదిస్తున్నారు.






Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# సుఖ సంతోషాలే ఆయుష్కారకాలు

ఆయుష్షును పెంచుకునేందుకు సంతోషంగా ఉండటమేనని పరిశోధకులు చెబుతున్నారు. ఈ విషయం నమ్మవచ్చంటారా...!నిజమేనని చెబుతున్నారు మానసిక వైద్యనిపుణులు. ఎవరైతే ఆనందంగా తమ జీవితాన్ని గడుపుతుంటారో అలాంటివారి ఆయుష్షు ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు తెలిపారు. ఈ మధ్య జరిపిన పరిశోధనల్లో పై విషయం వెల్లడైందని పరిశోధకులు పేర్కొన్నారు. కాబట్టి ఆయుష్షును పెంచుకోవడానికి మందులు, మాకులు అవసరం లేదని వైద్యులు తెలిపారు. కేవలం హాయిగా జీవితాన్ని గడపడం వస్తే చాలంటున్నారు మానసిక వైద్యనిపుణులు.

దీనికి చేయాల్సిందల్లా ఒక్కటే..అదేంటంటే...జీవితంలో ప్రతి చిన్న సమస్య వచ్చినాకూడా దానిని పెద్ద భూతద్దంలో చూసి చలించకూడదంటున్నారు మానసిక, ఆరోగ్య వైద్య నిపుణులు. జీవితంలో ఒడిదుడుకులు సహజమే. అలాగని ప్రతి చిన్న విషయానికి తల్లడిల్లిపోవాల్సిన అవసరం లేదంటున్నారు.

జీవితంలో ఒడిదుడుకులు ఎదురైనప్పుడు వాటిని సానుకూలంగా పరిష్కరించుకోవాలి. ఎవరైతే తమ జీవితంలో వచ్చే సమస్యలను సానుకూలంగా పరిష్కరించుకోగలుగుతారో అలాంటి వారి ఆయుష్షు ఎక్కువగా ఉంటుందని, వారు జీవితంలో అనుకున్నది సాధించగలరని మానసిక వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

మనిషిలో అరిషడ్వర్గాలు అనేటివి సహజంగా ఉండే లక్షణాలు. వీటిలో ఈర్ష్య అనే గుణం మనిషిలోని ఆయుష్షును క్షీణింపజేస్తుంది. దీంతో మనిషి త్వరగా మృత్యువుకు దగ్గరవుతుంటాడు. ఇప్పటివరకైతే కేవలం మనిషి ఆయుష్షుకు సుఖం అనేదిమాత్రం ఇదమిద్దంగాచెప్పలేమంటున్నారు వైద్యులు. కాని పరిశోధనల్లో తేలిన విషయాలేమంటే ఎవరైతే సుఖ సంతోషాలతో మానసికంగా ఆనందాన్ని పొందుతుంటారో అలాంటివారు జీవితాంతం ఆరోగ్యంగానూ, ఎక్కువ ఆయుష్షు వరకు జీవిస్తుంటారని మానసిక వైద్యులు తెలిపారు. దీనికి చేయాల్సిందల్లా ఒక్కటే ...సానుకూల దృక్పథం(పాజిటివ్ థింకింగ్)తో ఆలోచించడం అలవాటు చేసుకోవాలి.


మానసికంగా ఎవరైతే ఆనందంగా ఉంటారో, అలాంటివారు ఎక్కువ కాలం జీవిస్తారని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రజ్ఞుడు డాక్టర్. హావర్డ్ ఎస్. క్రైడ్ తెలిపారు. దీనికి ఆయన ఉదహరిస్తూ... మనో విశ్లేషణ సిద్ధాంతాలను రూపొందించిన సిగ్మండ్ ఫ్రాయిడ్ గురించి తెలియనివారంటూ ఉండరు. అలాంటి వ్యక్తి తన జీవిత కాలంలో సంతోషంగా గడిపినందులకే ఎక్కువ కాలం జీవించారని ఆయన తెలిపారు.

660మందిపై పరిశోధన చేసిన వారిని ప్రశ్నిస్తే వారి సమాధానం ఏంటంటే.. వారు చిన్నప్పుడు ఎంత ఆనందంగా ఉన్నారో...ఇప్పుడుకూడా అంతే ఆనందంగా తమ జీవితాన్ని గడుపుతున్నారని తెలిపినట్లు పరిశోధనలో తేలిందని ఆయన వివరించారు. తమ వయసు ముదిరేకొద్దీ చాలా సంతోషంగా ఉండటానికి ప్రయత్నిస్తున్నామని వారు సమాధానమిచ్చినట్లు క్రైడ్ తెలిపారు. నిరాశతో జీవితాన్ని గడిపేవారిలో రక్తపోటు సమస్య అధికంగా కనపడుతుంటుందని, నియమానుసారం ఆహారం తీసుకోకపోవడంతో శరీరంలో కొవ్వు శాతం పెరిగిపోతుంది. ఇలా నాలుగు సంవత్సరాలు జరిగితే మృత్యువుకు దగ్గరలోనే ఉన్నట్లు భావించాలని వైద్య నిపుణులు తెలిపారు.

కాబట్టి ఇలాంటి వారు తమ శరీర బరవుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలంటున్నారు వైద్యులు. అలాగే ధూమపానం, మద్యపానం చేయకుండా నియమానుసారం వ్యాయామంతో బాటు ఆహారం కూడా తీసుకోవాలని సూచిస్తున్నారు.



## ఆరోగ్యం



# క్యాన్సర్‌ను నిరోధించడం ఎలా?



క్యాన్సర్ మానవులు మరణానికి ప్రధాన కారణాలలో ఒకటి. క్యాన్సర్ వ్యాధి వస్తే ప్రాణాలు పోవడం ఖాయమనే భావన చాలామందిలో ఉంది. అయితే వ్యాధిని ముందుగా గుర్తిస్తే దాని నుంచి బయటపడటం సాధ్యమేనని అంటున్నారు వైద్యులు. క్యాన్సర్ అంటే ఒకప్పుడు చికిత్సే లేని రాచపుండు. కానీ ఇప్పుడు క్యాన్సర్ గురించి అంతగా భయపడాల్సిన అవసరం ఎంతమాత్రం లేదు. చిన్నపాటి జాగ్రత్తలతో అసలు రాకుండా కూడా నివారించడం సాధ్యమే అవుతుంది. సిగట్లు, ఇతర పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండటం, మద్యం తీసుకోవడం మానేయడం, మంచి ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకుంటే క్యాన్సర్ రిస్కు ఎంత ఉన్నా దాన్ని చాలావరకు జయించినట్టే. వంశంలో ఎవరైనా క్యాన్సర్ పేషెంట్లు ఉన్నవాళ్లు మరింత జాగ్రత్తగా ఉండాలి. ఆరోగ్యకరమైన అలవాట్లను పెంచుకోవడంతో పాటు అవసరమైన పరీక్షలు చేయించుకుంటే ఒకవేళ క్యాన్సర్ ఉన్నా మొదట్లోనే దాని మూలంతో సహా పెకిలించడం సాధ్యం అవుతుంది. క్యాన్సర్‌ను ఎంత ముందుగా గుర్తిస్తే అంత సులువుగా నయం చేయవచ్చన్నది మరువకూడదు.

**1. బ్రోకలీ తినండి:** బ్రోకలీ క్యాన్సర్ నిరోధించడానికి సమర్థవంతంగా పనిచేసే సూపర్ పుడ్స్ లో ఇది ఒకటి. దాని ఖఅఅమ్ఘుతీఎఱఅశీ-స్త్రవఅఱష నాశనం అయినప్పటికీ, ఇది మైక్రోవేవ్ బ్రోకలీ సిఫార్సు లేదు. ఉడికించి లేదా ఆవిరి పట్టించి తినడం వల్ల ఆరోగ్యానికి మంచిది.

**2. మీ మీల్స్ వెల్లుల్లి జోడించండి:** వెల్లుల్లి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ లక్షణములను కలిగి ఉంది. ఇది రోగనిరోధక వ్యవస్థ బలోపేతం చేస్తుంది మరియు క్యాన్సర్ నివారించడానికి సహాయం చేస్తుంది. అనేక అధ్యయనాలు వెల్లుల్లి విశేషంగా కడుపు క్యాన్సర్ ను నిరోధిస్తుంది.

**3. కొన్ని వ్యాయామాలు:** ఎటువంటి వ్యాయామం లేకుండా, చరుకుదనం లేని జీవన శైలి క్యాన్సర్ కు దారితీస్తుంది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల రోగనిరోధక వ్యవస్థ బలోపేతం చేస్తుంది మరియు శరీరం రసాయనాలు, ఎంజైమ్లు మరియు హార్మోన్లు నియంత్రణ సహాయపడుతుంది.

**4. గాఢ నిద్ర:** మానవ శరీరం అన్ని పనులు సరిగ్గా పనిచేయడానికి రోజూ కనీసం 8గంట సమయం నిద్ర అవసరం. రెగ్యులర్ గా సరైన నిద్రవల్ల ఒక ఆరోగ్యకరమైన ఎండోక్రైన్ వ్యవస్థ మరియు క్యాన్సర్ పోరాడేందుకు దాని సామర్థ్యం నిర్వహించడంలో సహాయం చేస్తుంది. ఇది కూడా ఒక ఆరోగ్యకరమైన ఎండోక్రైన్ వ్యవస్థ ప్రోత్సహించడానికి పూర్తి చీకటి లో నిద్ర అవసరం.

**5. ప్రాసెస్డ్ ఫుడ్స్ నివారించండి:** అనేక అధ్యయనాల ప్రకారం ప్రాసెస్ చేసిన ఆహారాలు మరియు చక్కెర గణనీయంగా ఉన్న ఆహారాలు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని తేలింది. అన్ని హెల్తీ డైయట్ ను తీసుకోవడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉండి క్యాన్సర్ తో పోరాడా గుణాలు కలిగి ఉంటుంది.

**6. గుడ్లు:** క్యాల్షియం సప్లిమెంట్ తో పాటు విటమిన్ డి. పుష్కలంగా ఉండే ఆహారాలు తీసుకోవడం వల్ల పెద్దగ్రేగు పాలిప్స్ (ప్రెద్ద ప్రేగు క్యాన్సర్) కారకాలను తగ్గిస్తుంది.


**7. నీరు:** మీరు బాత్రూంలో కు వెళ్ళిన ప్రతిసారీ, నీరు ఒక గ్లాసు త్రాగడం వల్ల బ్లాడర్ క్యాన్సర్ నుండి విముక్తి పొందవచ్చుని 1996 లో మెడిసిన్ న్యూ ఇంగ్లాండ్ జర్నల్ ప్రచురించిన ఒక అధ్యయనం లో ప్రేర్కొనబడినది. ప్రతి రోజు నీటి ఆరు 8-ఔన్సు గ్లాసెస్ త్రాగే పురుషుల శరీరంలో పిత్తాశయ క్యాన్సర్ వ ప్రమాదం సన్నగిల్లిందని కనుగొన్నారు. మరొక అధ్యయనంలో మహిళలు 45 శాతం తమ ప్రమాదాన్ని తగ్గించడంలో నీరు బాగా సహాయపడిందని పెద్ద ప్రేగు క్యాన్సర్ బారీ నుండి విముక్తి పొందారని కనుగొనబడింది.

**8. గ్రీన్ టీ:** ఒక టీ అలవాటు పడుతుంది. గ్రీన్ టీ యొక్క వైద్యం శక్తులు వేల సంవత్సరాలుగా ఆసియా విలువ జరిగింది. వెస్ట్ లో, కొత్త పరిశోధన ఇది క్యాన్సర్లు వివిధ అలాగే గుండె వ్యాధి వ్యతిరేకంగా రక్షిస్తుంది చెబుతాడు. కొంతమంది శాస్త్రవేత్తలు EGCG అని గ్రీన్ టీ లో ఒక రసాయన ఎప్పుడూ కనుగొన్నారు అత్యంత శక్తివంతమైన anticance కాంపౌండ్స్ ఒకటిగా ఉంటుంది భావిస్తున్నారు.

**9. చేపలు:** ఆస్ట్రేలియన్ పరిశోధకల అధ్యయనం ప్రకారం వారానికి రెండు మూడు సార్లు చేసులు తిన్న వారికి దాదాపు రక్త క్యాన్సర్, మైలోమా, మరియు హాడ్జికిన్స్ లింఫోమా అభివృద్ధి చెందే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ఇతర అధ్యయనాల ప్రకారం మహిళల్లో గర్భాశయ క్యాన్సర్ యొక్క ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**10. అధిక క్రొవ్వులను తగ్గించండి:** అధిక కొవ్వు జంతు ప్రొటీన్ తగ్గించి ఆలివ్స్ ను తీసుకోవడం ఉత్తమం. అధిక క్రొవుఉన్న మాసాంహారం తిన్నమహిళల్లో హాడ్జికిన్స్ లింఫోమా అభివృద్ధి చెంది 70 శాతం మందిలో ఈ ప్రమాదం ఎక్కువగా ఉందని కనుగొన్నారు. కాబట్టి, తక్కువ కొవ్వు ఉన్నది తినడం మంచిది. క్రొవ్వు అదికంగా ఉండే జంతు మాంసం తినడం కంటే చేపలు, పౌల్ట్రీ ఉత్పులు తినడం, ఆలివ్ నూనె వాడడం చాలా ఆరోగ్యకరం.

# గుండెపోటుకు దారితీసే ఛాతీ నొప్పులు




గుండెకు రక్త సరఫరా అయ్యే టప్పుడు ఏ కారణం వల్లనైనా ఇబ్బంది ఏర్పడితే రక్తప్రసరణ కష్టమవుతుంది. రక్తం పూర్తిగా ప్రవహించకపోవడంతో భరించలేని విధంగా ఛాతీలో నొప్పి వస్తుంది. ఆ నొప్పి శరీరంలోని మిగిలిన భాగాలకు కూడా వ్యాపిస్తుంది. ఇలాంటి పరిస్థితిని గుండెపోటు లేదా హార్ట్ ఎటాక్ అని అంటారు. నొప్పి లక్షణాలను బట్టి దానిని మూడు రకాలుగా విభజించడం జరిగింది.

**వేరియంట్ యాంజైనా**

సాధారణంగా విశ్రాంతి తీసుకునే సమయంలో ముఖ్యంగా రాత్రి సమయాల్లో హఠాత్తుగా వచ్చే గుండెనొప్పిని వేరియంట్ యాంజైనా అని అంటారు. ప్రశాంతంగా నిద్రపోతున్న వ్యక్తి ఒక్కసారిగా గుండెనొప్పి వచ్చి మెలికలు తిరిగిపోతాడు. మందు వేసుకోగానే నొప్పి తగ్గుతుంది. నొప్పి అదుపులోకి రాకపోతే వెంటనే వైద్యసహాయం పొందాల్సి ఉంటుంది.

**స్టేబుల్ యాంజైనా** : చాలామందిలో ఎక్కువగా వచ్చే సాధారణమైన గుండెనొప్పి ఇది. ఈ నొప్పికి సరైన సమయంలో గుర్తించి చికిత్స చేయించుకుంటే గుండెపోటుకు గురికాకుండా జాగ్రత్త పడవచ్చు. దీనికి సంబంధించిన గుండెనొప్పి కేవలం కొద్ది నిమిషాలు మాత్రమే ఉంటుంది. కొంచెం విశ్రాంతి తీసుకుంటే తగ్గిపోతుంది. అయితే ఒకసారి ఈ నొప్పి వచ్చినవాళ్లు భవిష్యత్తులో గుండెపోటు వస్తుందని గుర్తించాలి. మెట్లెక్కడం, పరిగెత్తడం, కష్టమైన పనులు చేయడం వంటివాటికి దూరంగా ఉండటం చాలా అవసరం.

**అన్‌స్టేబుల్ యాంజైనా:**

ఎలాంటి కారణాలు తెలియకుండా హఠాత్తుగా వచ్చే గుండెనొప్పిని అన్‌స్టేబుల్ యాంజైనా అని అంటారు. పదిహేను నిమిషాలకు మించి గుండెనొప్పి ఉంటే అది చాలా ప్రమాదకరమైన గుండెపోటుగా భావించి వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. ఎన్ని మందులు వాడినా, విశ్రాంతి తీసుకున్నా ఈ నొప్పి తగ్గదు. దీని లక్షణాలు స్పష్టంగా కనిపించవు. కనుక దీన్ని గుర్తించడం చాలా కష్టం. వెంటనే కార్డియాలజిస్ట్‌ను కలిసి చూపించుకోవాలి.

కారణాలు: గుండెపోటు రావడానికి ఎన్నో కారణాలుంటాయి. వాటిలో ముఖ్యంగా కనిపించేవి కొన్ని. వాటి పట్ల తగిన అవగాహన ఉండాలి. శారీరక శ్రమ అసలు లేకపోవడం వలన ఆహారపు అలవాట్ల వలన 80 శాతం మందిలో శరీరంలోని కొలెస్ట్రాల్ పెరిగి గుండెపోటు వస్తుంది. మానసిక ఆందోళన కారణంగా గుండెమీద ఒత్తిడి పెరిగి గుండెపోటు వస్తుంది. వంశపారంపర్యంగా కూడా 40 శాతం మందిలో ఈ సమస్య కనిపిస్తుంది. మద్యపానం, ధూమపానం వంటివి గుండెపోటు రావడానికి కారణాలు. కొవ్వు పదార్థాలు తక్కువగా తినడం ద్వారా రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయి గుండెపోటు వచ్చే అవకాశం ఉంది. రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టడం వలన హార్ట్ ఎటాక్ రావచ్చు. మధుమేహం, హై బీపీ నియంత్రణలో లేనివారిలో గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. స్థూలకాయం, వ్యాయామం లేకపోవడం వంటి కారణాలు కూడా గుండెపోటు రావడానికి దోహదం చేస్తాయి.

లక్షణాలు: రక్తప్రసరణలో అడ్డు ఏర్పడినప్పుడు గుండె కండనారికి కావాల్సిన రక్తం అందకపోతే ఛాతీ మధ్యభాగంలో భరించలేని నొప్పి వస్తుంది. దీనినే గుండెనొప్పి లేదా గుండెపోటు అంటారు. ఈ నొప్పి శరీరంలోని మిగతా భాగాలకు కూడా వ్యాపించడం జరుగుతుంది. మెడ నరాలకు, రెండు భుజాలకు, దవడకు, గడ్డానికి కూడా నొప్పి వస్తుంది. వెన్నుపూసకు కూడా ఈ నొప్పి వ్యాపించవచ్చు. అజీర్తిలాగా కడుపు పైభాగంలో కూడా నొప్పి వస్తుంది. ఈ నొప్పితోపాటు శరీరం చల్లబడిపోవడం, చల్లని చెమటలు పోయడం, బట్టలో మూత్రం పడిపోవడం, వాంతి కావడం, తెలియకుండానే విరేచ నం కావడం, శ్వాస పీల్చుకోవ డం కష్టంగా మారడం మొదలైన లక్షణాలు కనిపిస్తాయి. ఛాతీ ఎడమ భాగంలో వచ్చే నొప్పి ఎడమ భుజానికి, చేతివేళ్ల వరకూ పాకుతుంది. ఛాతీ అంతా బిగించినట్లుగా గుండె భారంగా ఉంటుంది. గొంతు దగ్గర పట్టేసినట్లుగా ఉండి తడి ఆరిపోయి మాట్లాడలేకపోతారు. కళ్లు తిరగడం, స్పృహ తప్పడం జరగవచ్చు. గుండె జబ్బులను హార్ట్ ఎటాక్‌గా నిర్ధారించడానికి చాలా రకాలైన పరీక్షలున్నాయి. అవి ఇ.సి.జి, టిఎంటి, ఎకో కార్డియోగ్రామ్, కరొనరీ యాంజియోగ్రామ్, లిపిడ్ ప్రొఫైల్ మొదలైనవి. వ్యాధి నిర్ధారణ బట్టి చికిత్స ఉంటుంది.

# తలకు మసాజ్ వల్ల.. అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు

**హెడ్ మసాజ్:** తలకు మసాజ్ చేసుకోవడం లేదా చేయించుకోవడం వల్ల నేచురల్ గా విశ్రాంతి పొంద వచ్చు. మానసికంగా మరియు శారీరకంగా విశ్రాంతి పొందవచ్చు. తలకు మసాజ్ చేయించుకోవడం వల్ల మనస్సు మరియు శరీరం చాలా తేలికపడుతుంది. ఎక్కువ పనిచేసేవారు, ఉద్యోగులు పనిఒత్తిడితో ఒత్తిడి ఎక్కువైనప్పుడు తప్పనిసరిగా వారంలో ఒకసారి తలకు మసాజ్ చేయించుకోవడం మంచిదని నిపు ణులు చెబుతున్నారు. తలకు మసాజ్ చేయించు కోవడం వల్ల ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుంది, తలలో రక్తప్రసరణ మెరుగుపరుస్తుంది, బ్లడ్ ప్రెజర్ తగ్గిస్తుంది. ముఖ్యంగా జీవకణాలను మరియు నరా లను విశ్రాంతి పరుస్తుంది. =జూ్యా మీ=జు: పొట్ట ఉదర భాగంలో మసాజ్ చేయడం వల్ల పొందే ఆరోగ్య ప్రయోజనాలు తలకు మసాజ్ చేయించుకోవడానికి స్పా లేదా సలూన్స్ కు వెళ్ళడం మంచిది. ఇంట్లో కూడా చేసుకోవచ్చు. అలా చేసుకోవడానికి చాలా సింపుల్ అండ్ ఈజీ టిప్స్ ఉన్నాయి ... 4-5 టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెను వేడి చేయాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు, అందులో చేతి వేళ్ళు నూనెలో డిప్ చేసి తలకు పట్టించి మసాజ్ చేసుకోవాలి. లేదా గోరువెచ్చని నూనెలో కొద్దిగా కాటన్ బాల్ డిప్ చేసి తలకు మసాజ్ చేసుకోవాలి. బాడీ మసాజ్ వల్ల పొందే ఉత్తమ ఆరోగ్య ప్రయోజనాలు ఒత్తిడి లేదా తలలో ప్రెజర్ పాయింట్స్ వద్ద కొద్దిగా ప్రెస్ చేస్తూ సర్క్యులార్ మోషన్ లో మసాజ్ చేసుకోవడం మంచిది 5-10మసాజ్ చేసి, తర్వాత రెండు నిముషాలు విరామం తర్వాత తిరిగి తలకు మసాజ్ చేయాలి. తలకు మసాజ్ చేయడం వల్ల పొందే కొన్ని హెల్త్ బెనిఫిట్స్ ఈ క్రింది విధంగా...

**మైగ్రేన్ తలనొప్పిని నివారిస్తుంది:** తలకు డీప్ గా హాట్ ఆయిల్ మసాజ్ చేసుకోవడం ల్ల మైగ్రేన్ సమస్యలను నివారిస్తుంది. రెండు వేళ్ళతో మసాజ్ చేయడం వల్ల తలనొప్పి తగ్గిస్తుంది. నూనె గోరువెచ్చగా ఉన్నప్పుడు ఉపయోగించాలని గుర్తుంచుకోవాలి.

**తలనొప్పి తగ్గిస్తుంది:** కొన్ని నేచురల్ రెమెడీస్ వల్లనే తలనొప్పిని తగ్గించుకోవచ్చు. అయితే తరచూ ఇబ్బంది పెట్టే తలనొప్పిని హెడ్ మాసాజ్ వల్ల మాత్రమే సాధ్యం అవుతుంది. హెడ్ మసాజ్ కు కొన్ని ప్రత్యేకమైన నూనెలో ఉపయోగించడం ల్ల కూడా నొప్పి తగ్గించడంతో పాటు, మనస్సు ఉపశమనం కలిగిస్తుంది.

**వెన్నునొప్పి నివారిస్తుంది:** హెడ్ మాసాజ్ వల్ల మెడ మరియు బ్యాక్ మజిల్స్ రిలాక్స్ అవుతాయి. దాని వల్ల నొప్పి నివారించబడుతుంది. వెన్ను నొప్పి తగ్గించుకోవడానికి. సలూన్ కు వెళ్ళడం మంచిది.

**నిద్రలేమిని నివారిస్తుంది:** రెస్ట్ లెస్ నైట్స్, లేదా నిద్రలేమి సమస్యలకు హెడ్ మసాజ్ చెక్ పెడుతుంది. గోరువెచ్చని నూనెతో సున్నితమైన హెడ్ మసాజ్ చేసుకోవడం వల్ల మంచిగా నిద్రపట్టడానికి సహాయ పడుతుంది.

**బ్లడ్ సర్క్యులేషన్ పెంచుతుంది:** ఆయిల్స్ తోటి తలకు మసాజ్ చేయడం వల్ల రక్తప్రసరణ నరాలకు మెరుగ్గా ప్రవహిస్తుంది. దాంతో శరీరంలో కండరాలు రిలాక్స్ అవుతాయి. మరియు స్ట్రోక్ ను నివారించు కోవచ్చు. మనస్సు తేలికపడుతుంది.

**ఏకాగ్రత మెరుగుపడుతుంది:** పిల్లలు చదువులో ఏకాగ్రత లేనప్పుడు, వారికి సున్నితమైన ఆయిల్ హెడ్ మసాజ్ ఎందుకు ఇవ్వకూడదు. ఇది వారి మూడ్ ను మార్చుతుంది. చదువు మీద, ఆటల మీద ఏకాగ్రత పెరుగుతుంది.

**ఒత్తిడి తగ్గిస్తుంది:** తలకు గోరువెచ్చని నూనెతో మసాజ్ చేయడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. తలకు చేతి వేళ్ళు ఒత్తుకుంటూ మసాజ్ చేసుకోవడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. ఇది హైటెన్షన్ తగ్గిస్తుంది.

**శరీరంను పునరుజ్జీవింపచేస్తుంది:** తలకు మసాజ్ చేసుకోవడం వల్ల మొత్తం శరీరం యొక్క ఆరోగ్యాన్ని మరియు మనస్సును విశ్రాంతి పరు స్తుంది.దాంతో శరీరంను పునరుజ్జీవింపచేయడానికి సహాయపడు తుంది.